Reg. No. 1118.

విడిపత్రిక రెండు అణాలు.

# ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Thursday, 30-9-43 No. 152

# నేపిల్సు సరిహద్దులలో అమెరికా పంచమసైన్యం

## అసెర్నో మిత్రసేనల వశమైనది

ఆల్జీర్సు, సెప్టెంబరు 29:—

అమెరికను పంచమసైన్యం నేపిల్సువద్దనున్న మైదానప్రాంతములకు చేరెను. సోరెంటో ద్వీపకల్పముయావత్తు మిత్రసేనల వశమయ్యెను.

బ్రిటిషుసేన విస్సూవియసు అను అగ్నిపర్వతముయొక్క చరియలవద్దకు అనుపాంపే నగరమునకు చేరెను.

ఆసెర్నోనగరం నిన్న మిత్రసేనలచే ఆక్రమింపబడెను.

బ్రిటిషు అష్టమసైన్యం అడ్రియాటికుక్క సముద్రతీరమున నిన్న జాసోనెటా అను పట్టణమును పట్టుకొనెను.

### నేపిల్సువద్ద జర్మనులు యుద్ధంచేస్తారు

జర్మనుసేనలు నేపిల్సునగరంవద్ద నిలుకడగా నిలువబడి యుద్ధంచేయవలెనని జర్మనుసేనానియను మార్షలు కెస్సర్లింగు తీర్మానించెను. జర్మనుసేన వెనుకకు పోయి నేపిల్సునగరం చేరుచున్నది.

న్యూయార్కు, సెప్టెంబరు 29:— జర్మనుసేన వాగెస్‌వైపుకు పలాయనమగుచున్నది.

### బారొనిస్సీ ఖాళీ

జర్మనుసేనలు మాంటారోపట్టణమును బారొనిస్సీ పట్టణమును ఖాళీచేసినవి. సాలెర్నో నుండి ఆబెరినోకు పోవుదారిమీద సాలెర్నోకు ఉత్తరంగా 9 మైళ్లలో మాంటోరో కలదు. 4 మైళ్లు ఉత్తరంగా బారొనిస్సీ కలదు. సాలెర్నోకు వాయవ్యంగా 7 మైళ్ళలో ఇకాసిల్‌జియాల్జియా కలదు. దీనినికూడా జర్మనులు ఖాళీచేసిరి.

ఆబెలినోకు 7 మైళ్ల దూరములో అమెరికనుసేన విస్తరించి జర్మనుసేనను ప్రక్కవాటుగా వెళ్లి ఆవరించుచున్నది.

### జర్మనుసేనలవైపు ఫిరంగులు తాల్చుట

దిన్యూవియను అగ్నిపర్వత ప్రాంతమున మకాము చేసియున్న జర్మనుసేనలపైకోస్తా నుండి బ్రిటిషు యుద్ధనావలు ఫిరంగులు తాల్చుచున్నవి.

### ఫాసియా ఆక్రమణ ప్రయోజనం

అడ్రియాటికుక్క సముద్రతీరము వెంట బ్రిటిషు అష్టమసైన్యం ముందుకు వేగంగా పోవుచు ఫాసియా విమానాశ్రయ ప్రాంతములను ఆక్రమించుటవల్ల నేపిల్సు నగరమును ఆక్రమించుటకు అది ఆధారభూతమగుచున్నవి. జర్మనుసేన యావత్తు మిత్రసేనలచే ఆవరింపబడి హతము కాకుండుటకై తప్పించుకొని పోవలెను.

నేపిల్సు నగరం ఫాసియానుంచి 70 మైళ్ల దూరంలో ఉంది. సాలెర్నోకు ఉత్తరంగా ప్రస్తుతం చేరియున్న బ్రిటిషుసేనల మకాములకు 20 మైళ్లదూరంలో నేపిల్సు కలదు. నేపిల్సు వద్దసైనను జర్మనులు నామమాత్రంగా యుద్ధంచేస్తారు గాని సర్వశక్తులను వినియోగించి పోరాడరు.

### అమెరికను సైన్యం తాసెల్‌లామేర్ ఆక్రమించెను

అమెరికనుసైన్యం కాసెల్‌లామేరును ఆక్రమించెను. నోసిరా అను ఊరుకూడా ఆక్రమింపబడెను. నేపిల్సుకు దక్షిణంగా జర్మను దుర్గశ్రేణి కొంతవరకు ఛేదింపబడెను. అమెరికను పంచమసైన్యం 6 మైళ్లు ముందుకు పోయెను.

నోసిరాకు 3 మైళ్లు నైరృతిగానున్న సాలూవద్ద నిన్న పోరాటం జరిగెను.

నిన్నటిదినము జర్మనులు చాలా వంతెనలను రస్తాలను నాశనముచేసిరి.

నేపిల్సుకు తూర్పుగా కొన్ని రస్తాలు కలిసే జంక్షను కలదు. సాన్ ఆంజెలో అను రస్తాలకూడలి మిత్రసేనల వశమైనది.

### జర్మను ప్రకటన

జర్మనువార్తా సంఘము నేడు బుధవారరాత్రి ఇట్లు ప్రకటించెను. నేపిల్సుకు యీశాన్యంగా కొన్ని పట్టణములను గ్రామములను జర్మనుసేనలు ఖాళీచేసి వెడలిపోయెను.

### ఫాసియా విమానాశ్రయములు: బ్రిటిషు ఆక్రమణ

ఫాసియావద్దనున్న 15 విమానాశ్రయములున్నూ బ్రిటిషు అష్టమసైన్యంచే ఆక్రమింపబడెను. ఈ పోరాటంలో చిరదళేలో జర్మను సైనికులు ఎక్కువగా హతులైరి.

ఫాసియా విమానాశ్రయములు వశమగుటవల్ల ఇచటినుండి బర్లిను నగరంమీదను జర్మను ఉత్తరప్రాంతంలోని నగరాలమీదను మిత్రవిమానాలు సులభంగా బాంబు వేసి రాగలవు. రుమేనియామీదను గ్రీసు మొదలైన బాల్కను రాజ్యాలమీదను బాంబులు వేసి రాగలవు. అడ్రియాటికుక్క సముద్రప్రాంతముమీద మిత్రమండలి ఆధిపత్యం వహించి తన పరాక్రమం చూపగలదు.

## మస్సులోనీ ప్రభుత్వం

### హిట్లరు ఆమోదం

లండను, సెప్టెంబరు 28:—

మస్సులోనీ ఏర్పరచిన కొత్త ఇటాలియనుప్రభుత్వమును సక్రమమైనప్రభుత్వమేయని జర్మనీప్రభుత్వము అంగీకరించుచున్నదని తెలియజేయుచు యుద్ధములో విజయము చేకూరువరకు మీతో చేదోడుగా నుండుమనియు మస్సులోనికి హిట్లరు తంతివార్త పంపెను.

### ఇతర రాజ్యాల ఆమోదం

మస్సులోనీ ఏర్పాటుచేసిన క్రొత్త ప్రభుత్వమును జపాను, రుమేనియా, బల్గేరియా, క్రోషియా, స్లోవేకియా ప్రభుత్వములు కూడా ఆమోదించెను.

## ఇటలీరాజు మకాం

### బారీనగరంలో ప్రభుత్వస్థానం

స్టాకుహోం, సెప్టెంబరు 29:—

స్వీడెనులోని స్వెరిస్కాడాగ్‌బ్లాడెటు అనుపత్రికకు స్విజర్లండులోని బెర్నినగరమునుంచి విలేఖరి యిట్లు వ్రాసెను:—

ఇటలీదక్షిణభాగంలోవున్న బారీ అనుపట్టణములో ఇటలీరాజున్ను, ఇటలీ యువరాజున్ను, మార్షలు బడోగ్లియోయున్ను, సర్వసేనానియగు ఆంబ్రోజియోయున్ను మకాము చేసియున్నారు. అచటనే ఇటలీరాజు తాత్కాలికంగా తన ప్రభుత్వస్థానమును ఏర్పాటుచేసికొనియున్నాడు.

### ఇటాలియనునావల విధ్వంసం

టారంటో, సెప్టెంబరు 28:—

రెస్సు అను ఇటాలియను రహదారినావ ప్రయాణికులకు అనేక సౌకర్యములు సకల సౌఖ్య విలాస ప్రదమైననావ. అది ఏడ్రియాటికుక్క సముద్రతీరమున నుంచబడ్డాయి. జర్మనులకు పట్టుపడకుండుటకై త్రోవలో ట్రిస్టీరేవులో ఆ నావను దానిలోని నావికులు ఆత్మవిధ్వంసమొనర్చిరి. కాంటిడిసావోయా అను నావకూడా అటువంటిదే. అది వెనిసురేవులో విధ్వంసమొనర్పబడెను. 21 వేల టన్నులనావలిని. వీనితో సమానమైన వక్కేనియా అను నావమాత్రము జర్మనులవశమైనది.

సాటర్నియా అను నావమాత్రము ఇటలీదక్షిణభాగంలోని ఒకరేవుకు చేరింది.

ఇంపెరో అను పెద్ద యిటాలియను యుద్ధనావయొక్క నిర్మాణము పూర్తియైనది. అది ట్రిస్టీరేవులో జర్మనుల వశమందున్నది.

మార్షల్సురేవునుండి వచ్చిన చాలా పెద్ద ఫ్రెంచినావలున్నూ ఇటాలియను స్టీమరులున్నూ జినోవారేవులో జర్మనులచే పట్టుకోబడెను.

## అమెరికాలో ఇటలీ స్వాతంత్ర్యవాదులు

### బడోగ్లియోకు అభినందన సందేశం

లండను, సెప్టెంబరు 28:—

మార్షలు బడోగ్లియోను అభినందించుచు ఇటలీలోనుంచి జర్మనులను తరిమివేయవలెనని బడోగ్లియో చేసిన విజ్ఞప్తిని ఆమోదించుచున్నామని తెలియజేయుచు ఇటలీస్వాతంత్ర్యముకొరకై అమెరికాలో సాగుచున్న ఉద్యమమునకు నాయకుడైన కవుంటుకారల్ సోర్జాగారు బడోగ్లియోగారికి తంతివార్త పంపినట్లుగా ఆల్జీర్సురేడియో ప్రకటించెను.

## నేపిల్సునగరవిధ్వంసం

నేపిల్సు నగరంలోనికి మిత్రసేనలు ప్రవేశించినప్పుడు ఆ రేవు మిత్రసేనలకు పనికిరానుండా జర్మనులు దానిని ధ్వంసం చేయుచున్నారు. రేవులోని నావలను రేవులోనే ముంచివేయుచున్నారు. అనుదినము అనేక కట్టడములను నాశనము చేయుచున్నారు.

అమెరికను పంచమసైన్యం సాలెర్నోకు తూర్పుగా 5 మైళ్లు ముందుకు వెళ్లినది. (1) లియోనీ (2) కాసిల్‌నూవోనో అను పట్టణములను ఆక్రమించెను. బ్రిటిషు సేన రెండుమైళ్లు ముందుకు పోయి నోసిరాపట్టణమును ఆక్రమించెను. నేపిల్సుకు సమీప ప్రాంతములకు చేరెను. విస్యూవియసు పర్వతపీఠమును సమీపించెను.

Reg. No. 1118.

విడిపత్రిక రెండు అణాలు.

# ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Thursday, 30-9-43 No. 152

# భారతదేశ ఆహారసమస్య

## అమెరికా ఉదాసీనతకు కారణాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:—

భారతదేశపు ఆహారసమస్య విషయమై అన్నివివరాలు అమెరికా ప్రభుత్వమువారికి తెలిసియున్నను వారు ఉదాసీనులుగ నుండుటకు కారణములు గురించి అమెరికావిషయమై సంగతి సందర్భములు తెలిసినవారితో సంప్రదించి మా న్యూఢిల్లీవిలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:—

ఈ దేశమునందలి ఆహారపరఫరా, ఇతర ఆర్థిక స్థితిగతుల విషయమై అన్ని సంగతులు అమెరికను ప్రభుత్వమునకు తెలుపబడెను. ఈ కారణముచేత భారతదేశ దుస్థితి అమెరికాకు తెలియదని గాని, అమెరికా ఉదాసీనముగా నున్నదని గాని చెప్ప వీలులేదు. ఐనను, యుద్ధముకల్ల యితరత్రయేర్పడిన స్థితిగతుల పూలకముగా అమెరికా భారతదేశమునకు సహాయముచేయుటలో అనేకచిక్కులు కలిగెను. 1942 సం॥లో అమెరికాయందు ఆహారధాన్యములు చాలా మిగులుగా నుండెను. రష్యా, బ్రిటను, ఉత్తరఆఫ్రికా, ఇప్పుడు ఇటలీ ఈ మిగులను పూర్తిగా పీల్చివేసినవి. రెండవది చాలామంది జనము సేనలలోను, యుద్ధసామగ్రిని ఉత్పత్తిచేయు ఫాక్టరీలలోను చేరుటవల్ల పొలములలో పనిచేయువారు తగ్గిరి. ఇందువల్ల 1944 సం॥ పంటలు బాగా పండు అవకాశములేదు. మూడవది, అమెరికా ప్రభుత్వమువారు తమ వ్యాపారనౌకలలో అధిక సంఖ్యను బ్రిటిష్ రిజిస్టరుకు మార్చుచున్నారు. భారతదేశం ఇదివరలో ఆస్ట్రేలియానుండి గోధుమలను దిగుమతిచేసికొనుచుండెను. ఇకమీదగూడ ఆ దేశమునుండియే తెప్పించుకొనవచ్చును.

ప్రపంచంలో పండుగోధుమ లన్నిటిని కొని ఒక కేంద్ర సంస్థద్వారా పంచిపెట్టుటకు వాట్‌స్ట్రింగులో జరిగిన యేర్పాటు విషయమై యడుగగా, ధాన్యము కొరవగా నున్న దేశప్రజలకు ఆహారపదార్థములు పంపు యేర్పాట్లు జరిగెనని వీరు చెప్పిరి. స్థితిగతులు మారినప్పుడు ప్రజలు ఆహారములో గూడ మార్పుచేసికొనవలెను. భారతదేశములో పట్లుగాదు. మామూలుగా తాము తిరుధాన్యములు లేకపోయినప్పుడు ప్రజలు పస్తుండెదరు గాని యితర ధాన్యములనుపయోగింపరు, అని వారనిరి.

### అరువు, కవులు సహాయము

అరువు, కవులు సహాయము విషయమై యడుగగా వారిట్లనిరి:—

సుంకములకు సంబంధించిన క్లాజు సందర్భమున పేచీ యేర్పడుటచేత ఈ సమస్య యంతయు ప్రస్తుతము ఆవిరయించబడినది. అదిగాక అరువు, కవులు బిల్లునుసరించి అమెరికా సహాయము చేయవలసినచో, తాము పంపు ధాన్యములు దొంగమార్కెటుకుగాక దురవస్థలో నున్న ప్రజలకు చేర్చునున్నదని అమెరికాకు సంతృప్తి యేర్పడవలెను.

### రెడ్‌క్రాసువారు సహాయము చేయలేరు

1918 సం॥లో రెడ్‌క్రాసువారు ఐరోపాఖండమునకు ఆహారము చేకూర్చిరి. కాని భారతదేశమునకు సహాయము చేయుటకు తగిన ద్రవ్యముగాని, కట్టుదిట్టములుగాని యిప్పుడు రెడ్‌క్రాసువారికి లేవు. వివిధరంగములయందలి అమెరికను సేనలకు సహాయము చేయు కార్యమునం దిపుడు అమెరికను రెడ్‌క్రాసువారునిమగ్నులైయున్నారు.

## ఈజిప్టుకు పీటరు రాజు ఆగమనం

### యుగోస్లావు ప్రభుత్వసభ్యులు కూడా వచ్చారు

కైరో, సెప్టెంబరు 29:—

పీటరురాజు గారు యుగోస్లావియా ప్రభుత్వసభ్యులు ఇంగ్లాండునుండి ఈ జిప్టుకు వచ్చారు. సర్వసేనాని జివుకోవిజ్ గారు డిప్యుటీసేనాని మిహిలోవిక్ గారు ప్రధాన మంత్రి ఫ్యురిక్ గారు రాజుతోపాటు వచ్చారు. క్యాబినెటులో స్లోవెన్ డైన యంక్యావిన్ గారు రాజు మున్నగువారు ఇంగ్లాండునుండి జయద్రథకుండు తన సభ్యత్వానికి రాజీనామా నిచ్చిరి.

### కైరోలో యుగోస్లావియా ప్రభుత్వస్థాపన

కైరో, సెప్టెంబరు 29:—

స్వతంత్ర యుగోస్లావియా ప్రభుత్వమునకు ప్రాతిపదికంగా పీటరురాజు కైరోలో యీ వాళ్ళ యుగోస్లావు ప్రభుత్వము స్థాపించెను.

### యుగోస్లావుసేనలు స్ప్లిట్ రేవు ఖాళీచేసెను

లండను, సెప్టెంబరు 29:—

శత్రుసేనలు తమను చుట్టుముట్టకుండా కుండుటకు యుగోస్లావు జాతీయసేనలు స్ప్లిట్ రేవును ఖాళీచేసినవని ఈ వాళ్ళ ప్రకటింపబడెను.

## లవాలుకు ప్రాణాపాయం తప్పెను

జ్యూరిక్, సెప్టెంబరు 28:—

10 రోజుల క్రితం యం. లవాలుగారికి ప్రాణగండం కొద్దిలో తప్పినట్లు వార్త దెలుస్తున్నది. అతడు విషీనుండి ఛాబెల్లెనకు ప్రయాణము చేయబోయే పూర్వము మోటారుబండిలో రహస్యముగా దాచబడిన ఒక బాంబు కంటపడెను.

## నాంచాంగువద్ద తీవ్రపోరాటం

చుంకింగ్, సెప్టెంబరు 29:—

చైనా యుద్ధకార్యాలయ ప్రకటన యీవాళ యిట్లు తెలుపుచున్నది:- కియాంగ్సి రాష్ట్ర ప్రధాన పట్టణమగు నాంచాంగుకు 12 మైళ్లు దక్షిణమున పూనది తూర్పుఒడ్డున తీవ్రపోరాటం సాగుచున్నది. ఈ స్థలమున జపానుసేనలు గత శనివారంనాడు నదినిదాటి చైనాసేనల స్థావరములమీద తీవ్రముగా దాడి సాగించెను.

### స్కాట్లాండులో బొగ్గు పనివారి సమ్మె

లండను, సెప్టెంబరు 28:—

సమక అనధికార సమ్మెలో పాల్గొన్న తోటి కార్మికులకు జరిమానా విధింపబడినందుకు అసమ్మతి తెలుపుటకుగాను 8 వేల బొగ్గుగనుల పనివారు స్కాట్లాండులో సమ్మె జేస్తున్నారు. వారిలో రెండుగనుల పనివారు మాత్రం యీ వాళ్ళ మళ్లీ పనిలో చేరుతున్నారు. సుమారు 7 వేలు యింకా సమ్మె సాగిస్తున్నారు.

### లండనులో స్త్రీల సభ

లండను, సెప్టెంబరు 28:—

ఈవాళ ఆల్బర్టుహాలునందు జరిగిన 6 వేల స్త్రీల సభలో ప్రధాని చర్చిలుగారు ఉపన్యసించారు. కార్మిక మంత్రి అర్నెస్టు బేవిన్ గారు అధ్యక్షత వహించిరి. యుద్ధ సహాయ్యము బాధ్యత స్త్రీలెంతవరకు భరించవలెనను విషయము చర్చించుటకు యీ సభ ప్రభుత్వముచే సమావేశపరుపబడెను.

### జపాను నావల ముంపు

లండను, సెప్టెంబరు 29:—

న్యూగినీలో వేవక్ వద్ద 7 జపాను నావలను మిత్ర బాంబర్లు ముంచెనని ఒక అధికార ప్రకటన తెలుపుచున్నది.

# పన్నుల హెచ్చింపువల్ల 340 లక్షల రాబడి వెంపకం

## మద్రాసు ప్రభుత్వ నిర్ణయాలు

మదరాసు, సెప్టెంబరు 30:—

మదరాసు ప్రభుత్వంవారు రేపటినుండి వస్తువిక్రయం పన్ను, వినోదాలపన్ను, స్టాంపుడ్యూటీలు పెంచుటకు నిశ్చయించి యీ దిగువ రీతిగా ప్రకటించిరి:—

## క్రిమెంచెంగు రష్యను వశమైనది

### నీపరునదికి 3 మైళ్లలో రష్యనుసేనలు

లండను, సెప్టెంబరు 29:—

నీపరునది తూర్పుతీరమున క్రిమెంచెంగు పట్టణముకలదు. ఇది రష్యనులచే ఆక్రమింపబడినది. నీపరునది తూర్పుతీరమున ఇదియే జర్మనులకు మంచి ఆయుధపట్టుగా నుండెను. ఇది నీప్రో పెట్రోవ్‌స్కుకు వాయవ్యంగా 85 మైళ్లలో ఉన్నది. ఇది రైల్వేజంక్షను భార్కోవునుంచి బ్రియాంస్కునుంచి రైలు మార్గములు ఇచటకువచ్చి కలియును. ఇచట పిండిమరలు చాలాకలవు 60 వేల జనాభాగల పట్టణం. 1941 సెప్టెంబరులో రష్యనులు వానిని విడిచిపెట్టిరి. తిరిగి యిప్పుడు ఆక్రమించిరి.

### కీవునగరంవైపు రష్యనుదండయాత్ర

మాస్కో, సెప్టెంబరు 29:—

కీవునగరం నీపరునది పడమటియొడ్డున ఉన్నది. నీపరునది తూర్పుతీరమంతటను రష్యనులు చేరియున్నారు. రష్యనుసేనలు 100 మైళ్ల పొడుగున నీపరునది తీరము వెంటచేరియున్నవి. కీవు నగరానికి చేరుటకు అనది వెంట 8 మైళ్లపొడువున నదినిదాటుటకు రష్యనుసేన సిద్ధమగుచున్నది. కీవుపట్టణ రష్యనుసేన ఇంకా నీపరునదీతీరమునకు 8 లేక 4 మైళ్లదూరంలో ఉన్నది.

## త్రైరాజ్య సమావేశం

### హాల్‌గారు హాజరవుతారు

వాషింగటను, సెప్టెంబరు 29:—

త్రైరాజ్య సమావేశానికి హాజరగుటకు తా నెంచియున్నట్లు కార్డెల్‌హాల్‌గారు తన తోటి సభ్యులకు తెలిపిరి. విమాన ప్రయాణము పడదనే కారణమున యీ సభ మాస్కోలో బదులుగా లండనులో బహుశా జరుగునని తలపబడుచున్నది.

### ఇంకా ఏదీ నిర్ధారణకాలేదు

కార్డెల్‌హాల్‌గారు మాస్కోవెళ్లే విషయమున నిర్ధారణగా యింకా ఏదీ నిర్ణయము కాలేదని రాజువెల్టు అధ్యక్షుడు యీవాళ పత్రికాప్రతినిధుల సభలో తెలిపిరి. అమ్మిరలు స్టాండ్లీగారు మాస్కోకు రాయబారిగా తిరిగి వెళ్లెదరా అనే విషయము కూడా నిశ్చయం కాలేదనిరి.

1943-44 బడ్జెటు అంచనాలలో యీయేడు రూ 2182.62 లక్షలు రాబడి రూ 2122.58 ఖర్చు అంచనావేసి రూ 10.05 లక్షలు మిగులు నని ఎంచుబడెను. కానిగడచిన మాసములలో ఆరునెలలలోని ఖర్చులు చూసుకొంటే, యీ మిగులు ఎక్కువ తగులుగ మారునట్లు తెలిసెను. బడ్జెటులో అనుకోని ఖర్చులు అనేకం చేయవలసివచ్చెను. బళ్లారి, అనంతపురం, కర్నూలుజిల్లాలందలి కరువు సహాయపనులకు రూ 14 లక్షలు అంచనా వేయగా యీసాలాంతమునకు కనీసం రూ 2½ కోట్లు అయేటట్లు వుంది. రేపనింగుకొరకు సరకు కొనుగోలు పంపకం విభాగానికి అధికం ఖర్చు ఎంతో ఎక్కువగును. 1943 జూనుమాసంలో ప్రభుత్వోద్యోగుల కిచ్చిన అధికకరువుభత్యాలకు బడ్జెటు అంచనాలకన్న రూ 20 లక్షలధికవ్యయమగును. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు అలవెన్సులు (15లక్షలు), వ్యవసాయదారుల చావుబాకీల రద్దునకు రూ 18 లక్షలు బడ్జెటు అంచనాలలో చేర్చనేలేదు.

### యుద్ధానంతర నిర్మాణానికి నిలవ

యుద్ధానంతరం పునరుద్ధరణ కార్యాలకు డబ్బు నిలవ చేసియుంచుట, ఇండియా ప్రభుత్వము వారు అనుసరించుచున్న నోట్ల చెలామణి తగ్గించు కార్యక్రమమునందు తోడ్పడుట అవసరమని ప్రభుత్వంవారికి తోచుచున్నది. ధరలు తగ్గించుటకై ప్రజలకు చేకూరిన అధికకొనుగోలుశక్తిని తగ్గించుట అవసరము. అధికంగా చేయవలసిన ఖర్చులకును, పిలయితే యుద్ధానంతరం వ్యయంచేయుటకు డబ్బు నిలువ చేయుటకును, సరళు లేనపుడు ప్రజలలో అనవసరమయిన కొనుగోలు శక్తి తగ్గించుటకును, యీవత్సరమే తగినంతఅధిక రాబడి వసూలుచేయుట అవసరమని ప్రభుత్వంవారు తలంచుచున్నారు.

రిజిస్ట్రేషను రుసుము గత ఏప్రిలులోనే ఎక్కువచేయబడినది. దీనివలన రూ 16½ లక్షల రాబడి గల్గును.

గుర్రపు పందెముల పన్ను యిటీవలవరకు నూటికి 1¼. ఉదకమండలంలోను, గిండీలో 8⅓%చొ॥న వసూలు చేయబడుచుండెను. ఉదకమండలంలో 1943 సెప్టెంబరు 1 నుండి 8⅓ వరకును పెంచబడును. ఈ సారి గుర్రపుపందెములు ప్రారంభమైనప్పటినుండియు నూటికి 6¼ చొప్పున గిండీలో వసూలు చేయబడును.

### స్టాంపు పన్ను

1943 అక్టోబరు 1 నుండి కొన్ని వ్యాపారాలకు సంబంధించిన డాక్యుమెంటులు

3 పేజి చూడుము)

# బెంగాలులో దుర్భరక్షామం - ప్రభుత్వమువారి అశ్రద్ధ

లండను, సెప్టెంబరు 28:—

కలకత్తాలో స్త్రీలు పురుషులు ఆకలిబాధచే తూలి క్రిందపడిపోవుచున్నట్టియు, మరణించుచున్నట్టి చిత్రములను 'సండే పిక్టోరియలు' పత్రిక ప్రకటించుచు యిట్లు వ్యాఖ్యానము గావించెను.

వీరు గ్రీసునందలి జర్మనుబానిసలుకారు. బ్రిటిషుసామ్రాజ్యపౌరులు. ఇంత అవమానకరమగు అశ్రద్ధకు యెట్టిసాకు వుండజాలదు. ఈ ప్రజలకు అన్నముపెట్టు బాధ్యత ప్రభుత్వమువారిదిగా నుండవలెను. నిరాలస్యముగా ప్రభుత్వమువారీబాధ్యతను నిర్వర్తింపవలెనని ఆంగ్లదేశ ప్రజలందరును కోరవలెను.

చిక్కి, శల్యావశిష్టమై, అస్థిపంజరములవలెనున్న ఈ మనుష్యుల ఘోరవికృతాకారములు ప్రజలకు మితిలేని ఆనుతాపము కలిగించెను. ఇట్టి దుస్థితిలో అధికారులు చూపుచున్న అశ్రద్ధను వారు ఖండించుచున్నారు.

### ఇతర సంస్థల తీర్మానాలు

భారతప్రజలయెడల నిర్వహింపవలసిన బాధ్యతను ప్రభుత్వమువారు నిర్వహించి కరువును తొలగించుటకు వెంటనే చర్యలు గైకొనవలెనని ఫాక్టరీల పనివారు కోరుచున్నారు.

స్వరాజ్యభవనము మున్నగు స్థలములలో ఇండియా లీగువారిచే అసమ్మతిసభలు జరుపబడినవి.

లండనులో బహిరంగప్రదర్శనము జరుపుటకు భారతీయులు యేర్పాట్లుచేసిరి. ఈ ఊరేగింపు లండనువీధులగుండా వెళ్లి ఇండియాకార్యాలయము, డౌనింగుస్ట్రీటుపద్ద ఆగిపోవును. (ప్రత్యేకవిలేఖరి)

### వేల్సుగనుల పనివారి తీర్మానం

కార్డిఫ్, సెప్టెంబరు 29:—

భారతదేశంలో ఆహారపదార్థములు కొరతగానుండే పరిస్థితిని చర్చించుటకు పార్లమెంటును వెంటనే సమావేశపరుచమని కోరుచు నిన్న దక్షిణ వేల్సుగనుల పనివారి కార్యవర్గము తీర్మానించెను. ఎక్కువలాభాలు సంపాదించు ఉద్దేశ్యముతో ఆహారధాన్యములను నిలవయుంచుకొనే యత్నములను ప్రభుత్వం భగ్నపరచవలెననియు కోరబడెను. భారతీయుల సహాయార్థం 350 పౌనులు విరాళమును గనులపనివారల కార్యవర్గ మొసగెను.

### ఆస్ట్రేలియా గోధుమలు నవ్వలి చేయు నా

క్యాన్బెరా, సెప్టెంబరు 28:—

బ్రిటిషువారు నావలు యివ్వగలిగినట్లయితే ఇండియాలో క్షుద్బాధితులకు కావలసిన గోధుమలను ఆస్ట్రేలియా సప్లయి చేయగలదనియు సరకు రవాణాకు సిద్ధంగానున్నదనియు ఆస్ట్రేలియా వ్యవసాయ మంత్రి విలియం జేమ్సుస్కల్లీగారు తెలిపిరి. బ్రిటిషువారు నావలు యివ్వగలరో లేదో యింకా ఎట్టి సూచన తెలియలేదు. గోధుమలు పంపటానికి మాత్రము ఆస్ట్రేలియా సర్వసిద్ధంగా నున్నది.

### క్షామ నిధి కమిటీ

ఇండియా క్షుద్బాధితులకు సహాయపడుటకయి ఆస్ట్రేలియాలో ఒక సహాయ్య నిధి కమిటీ ఏర్పాటు చేయబడెను.

## వేవెలుప్రభువుకు వీడ్కోలు విందు

లండను, సెప్టెంబరు 28:—

ఇండియా హైకమిషనరు సర్ రంగనాథంగారు వారిసతీమణి ఈవాళ ఇండియాభవనమున వేవెల్ ప్రభువు దంపతులకు వీడ్కోలువిందొసగిరి. అమెరికదంపతులు, ఆట్లీదంపతులు, సర్ జాన్ ఆండర్సన్, వారి సతీమణి, అమెరికనురాయబారి విసాంటు వారిసతి, బెవిన్ దంపతులు, చర్చిలుసతి, క్రాన్బోరన్ ప్రభువు, దంపతులు, నేపాలు, మంత్రి వెల్లింగ్టన్ కూగార్లు విందుకు హాజరైరి.

వేవెలుప్రభువు ఇండియాకు వెళ్లుటకు పూర్వం క్యాబినెటుసభ్యు లొసగే కడపటి విందుకు హాజరయ్యెదరు.



## ప్రకటన

కోదాడుగ్రామంలోవున్న శ్రీ రఘు నాథ రయిసు గ్రౌండునట్ అండ్ ఆయిల్ మిల్లు కంపెనీ ఫ్యాక్టరీని ఒక్క సంవత్సరం 11 మాసములు వర్కింగు చేసుకునే అద్దె కంట్రాక్టును 1-10-43 సాయంత్రం 4 గంటలనుండి సదరు మిల్లుఆవరణలో వేలం వేయుదుము. మరిద్ద వివరములను తెలుసుకొనవచ్చును.

నాగుబండి పద్మయ్య,
పారేపల్లి సూర్యనారాయణ.
అధికారంపొందిన యేజెంట్లు :
కోదాడు N. S. Ry. (నిజాంరైల్వే)

## నోటీసులు

మద్రాసు స్మాల్ కాజు కోర్టు
సూటు నెం. 2584/1943

వాది:—కదిరివేలాయుధ్ధ.

ప్రతివాదులు:—డి. వెంకట మునుస్వామిచెట్టి, S/o దొంతి నారాయణస్వామి చెట్టి, కుప్పాళ్ళ కరుప్పసత్రం, చిత్తూరుజిల్లా.

ఇందు మూలముగా తెలియజేయున దేమనగా, యీ దావా ది 5-10-43 వ తేదీన ఉదయం గం. 11 లకు మూడవ జడ్జిగారి సమక్షమున విచారణకు వాయిదా వేయబడినది. కాబట్టి మీరు ఆ తేదీన హాజరు కానిచో, ఎక్సుపార్టీ డిక్రీ చేయబడును.

ఎస్. ఆత్మనాథన్,
వాదులతరపు అడ్వకేటు.

కర్నూలు సబ్ జడ్జి కోర్టులో
O. S. 36/1943.

వాది:—నారాయణ మాదిరెడ్డి సాకిన బ్రాహ్మణ కొటుకూరు.

ప్రతివాదులు:—1. కట్టా సుబ్బారెడ్డి, 2. పర్వతరెడ్డిగారి వీరారెడ్డి.

ఈ దావాలో వాది, 1 ప్రతివాది తన సమీప బంధువైన 2 ప్రతివాది పేర తన తాలూకు యావత్తు స్థిరాస్థి తనరుణ దాతలను ముంచవలెనను తలంపుతో విక్రయించినందున సదరు విక్రయం రుణదాతల హక్కులను బాధించనేరదని Transfer of Property act 53 సెక్షన్ ననుసరించి డిక్లరేషన్ పొందుటకు 1 ప్రతివాదియొక్క అందరు క్రెడిటర్ల తరపున Representative దావాగా దాఖలు చేసియున్నాడు. గనుక 1 ప్రతివాదియొక్క రుణదాతలు యెవరైనను యీ దావాలో పార్టీగా చేరుటకు యిష్టపడునెడల కోర్టు వారికి యీ దావా వాయిదాలోపల అనగా 21-10-1943 లోపల అర్జీ దాఖలు చేసుకొనవచ్చును.

కర్నూలు } ఎస్. వి. నరసింహారావు,
27-9-43 } వాదితరపు ప్లీడరు.

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచరు
ఆర్డినరీ ఒరిజినల్ సివిల్ జూరిస్ డిక్షన్

అప్లికేషను నెం. 1892 ఆఫ్ 1943
ఒ. పి. నెం. 158 ఆఫ్ 1938
1913 ఇండియన్ కంపెనీల చట్టము 7
విషయములోను

తిరువాన్కూరు నేషనల్ & క్విలను బ్యాంకు లిమిటెడ్., (లిక్విడేషనులో నున్నది)
విషయములోను

పిటిషనర్లు:—ఎస్. బర్కత్ అలి తదితరులు.
అప్లికెంట్లు:—సిరిల్ గిల్ మరి యిద్దరు, జాయింటు ఆఫీషియల్ లిక్విడేటర్లు.

జస్టిస్ బెల్ గారి డైరెక్షన్ ప్రకారము యింధ్రుమూలమున తెలియజేయున దేమనగా, పైన తెల్పిన కంపెనీయొక్క కంట్రిబ్యూటరీ లందరిని ఒక కాల్ (Call) అడుగుటకున్న సదరు కాల్, పేరు ఒకటింటికి యిరవై అయిదు రూపాయలు చొప్పున యుండుటకున్ను అనుమతికిగాను దాఖలు చేసికొనిన అప్లికేషను, 1943 సం॥ నవంబరు 4 వ తేదీ గురువారం ఉదయం గం. 11 లకు సదరు జడ్జిగారు తమ ఛేంబర్సునందు విచారించుటకు సమయము నిర్ణయించిరి. దీనికి సంబంధించినవారందరు ఆరోజున, ఆహేతువునకు హాజరై, సదరు "కాల్"కు ఆక్షేపణలను తెలుపుకొనవచ్చును.

1943 సెప్టెంబరు 25 వ తేదీ.
C. GILL,
For Self & Co-Official Liquidators.


శగలకు రామబాణం
ఘనసారదంతిని
ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అంటు శరీరోగములకు, స్త్రీల కుసుమవ్యాధులకు, మూత్రవ్యాధులకు వజ్రాయుధము.
సీసా 1-కి రు. 1-8-0. అనుపానమునకు చందిని అత్తరు సీసా అ. 8/- వి. పి. అ. 9.
పి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, బెల్లారిజిల్లా.


## గంటలపంచాంగం

స్వభానువత్సరం ఆశ్వీయుజ శు॥ద్వితీయ 1943 సం॥ అక్టోబరు 1 శుక్రవారం

శు॥ ద్వి సా 6-18 చిత్తమ 3-54 ఉ॥ం రా 9-39 ల 11-17 కు.

శు॥ తృతీయ అక్టోబరు 2 శనివారం

శు॥ తృ సా 6-13 స్వాతి సా 4-30 ఉ॥ం రా 10-8 ల 11-44 కు.

# ఆంధ్రపత్రిక

స్వభాను వం॥ భాద్రపద శు॥ ప్రథమ గురువారము

## రష్యా—నాజీవ్యూహం

రష్యారంగమున సోవియటు సేనల అద్భుతవిజయములు, మిత్రులకును శత్రులకును గూడ దిగ్భ్రమ గలిగించుచున్నవి. గత ఆగస్టుమాసారంభమున, నాజీసేన లింకను మాస్కో-వైమియా రైలుమార్గమును తమ వెలుపలి రక్షణ ప్రకారముగ నిడుకొని దుర్జేయములై నిలచియుండెడు. ఆ ప్రకారమున ఓరెల్ ఉత్తరమున దుర్గమును, దక్షిణమున కార్కోవునగరమును, రక్షించుకొనుటకు తమశక్తినంతను వినియోగించి పోరాడెదరని అపుడు చాలమంది తలంచిరి. కాని ఆగస్టు 4-వ తేదీన నాజీసేనలు ఓరెలు దుర్గమును ఖాళీ చేసెను. అటుపిమ్మట ఇరువదిదినములకే జర్మనులు కార్కోవ్‌ను గూడ వదలుకొనవలసివచ్చెను. నాటినుండియు, రష్యను వాహినులు శత్రుపక్షుల చాపచుట్టగ చుట్టి వెనుకకు దొర్లించి వేయుచున్నవి. గత నెలదినములలో రష్యను బలములు యుద్ధరంగము పొడుగునను 100—150 మైళ్లు లోనికి చొచ్చుకొని పోవుటయె గాక, మధ్యరంగమున రెండు వత్సరములుగ జర్మను యుద్ధయంత్రమునకు ప్రధాన కేంద్రముగ నున్న స్మాలెన్‌స్కు నగరమును గూడ ఆక్రమించినవి. రష్యనులు నేడు డిసీపరునదిని పలుప్రాంతములలో దాటినట్లును, దక్షిణ యుక్రేన్ రాజధాని యగు కీవ్‌నగరమును చుట్టుముట్టనున్నటులును వార్తలు దెలుపుచున్నవి. కీవు నగరమును రష్యను లాక్రమించుకొన, గల్గిన యెడల, డిసీపరునది మలుపున గల నాజీ సైనికనియమములస్థితిగూడ ప్రమాదకరమగును. కైవియాయందలి జర్మను సేన లిపుడు తప్పించుకొని బయటపడుటకు వీలు లేక, రష్యనులకు లొంగిపోక తప్పదు.

ఇటీవలవరకును అమోఘమగు విజయముల చూరగొనియున్న నాజీ యుద్ధయంత్రము, రష్యారంగమునందిట్టి పరాజయములకు గురియగుచుండుట వింతగ కన్పించుట సహజము. ఈ విజయము లన్నిటికి సోవియటు సేనల సాహసపరాక్రమములే కారణమా లేక, జర్మను వ్యూహమునందీయుపసంహారము గూడ నొక భాగమా యను సందియములు కొందరికి గలుగవచ్చును. గత రెండు వత్సరముల దారుణపోరాటమున అలసికొలది రష్యనుసైనికులు రణరంగమున హతులైరి. అయినను ఈలోపున సోవియటు నాయకుల కృషివలన, ఆయుధసంపత్తియందును, సైనికసంఖ్యలయందును గూడ రష్యాస్థితి నేడు సంగ్రామారంభమునకంటె చాల బలవత్తరమైనది. రష్యారంగమున జర్మను లిపుడు రెండు వందల డివిజనుల కంటె ఎక్కువ సైన్యమును ప్రయోగింపగల్గుటలేదు. రష్యను లీరంగమున మూడువందల డివిజనులన్నను ప్రయోగించుచున్నారు. కనుక, జర్మను పరాజయములకు చాలవరకు, రష్యను బలములు ఒత్తిడియే యని చెప్పక తప్పదు. కాని, జర్మను లిటుల వెనుకకుపోవుట యందు కొంత యుద్ధవ్యూహము గూడ లేకపోలేదు. సంగ్రామమున రష్యా నోడించుట అసాధ్యమని నాజీనాయకు లిపుడు గుర్తించిరి. ఇటీవల ఫిన్లండు మంత్రి, విడి సంధికి సంసిద్ధతను వెల్లడించుచు నీవిషయమును బహిరంగముగనే అంగీకరించెను. అదిగాక, బ్రిటను- అమెరికాలు ఇటలీమీదుగా ఐరోపాలో నపుడే దండయాత్రను సాగించుచున్నవి. కొలదినెలలలోనే, ఐరోపా పడమటితీరమునను బాల్కనుల యందును కొత్తరంగముల గూడ ప్రారంభింపవచ్చును. ఇట్టి స్థితిలో, రష్యారంగమున జర్మను లీవత్సరము గూడ తమ సేనల డిసెంబరు చలిబాధలకు గురి చేసుకొనుచు, ఇట రంగముల నరక్షితముగ విడచుటయం దర్థము లేదు. అందుచే, జర్మనులు రష్యారంగమున లభ్నిటియందు నుపసంహారించుకొనుచున్నారు.

అయితే ఈ విధముగ వీ రెంతవరకు వెనుకకు పోయెదరు? నాజీలు వెనుకకు తగ్గినను రష్యనులు వారిని వదలెదరా యను నజే ప్రశ్న. డిసీపరునదిని వదలిన పిమ్మట రష్యాయందు జర్మను వాహినులు నిలచుటకు నైసర్గికముగ అంత అనుకూలమగు ప్రదేశమిం కొకటి లేదు. అందుచే, జర్మను సేనలు క్రమముగ పోలండు సరిహద్దులవరకు నుపసంహరించుకొనవలసియుండును. అటు లుపసంహరించుకొనుటవలన, జర్మను సప్లయి కేంద్రములకునుయుద్ధరంగమునకును గల దూరము తగ్గి, సప్లయిసమస్య చాలవరకు సులభమగుటయెగాక, తమకు గల పరిమితమగు సైన్యముతో, రెండు మూడు రంగములయందు దొరికేసారి దండయాత్రల ప్రతిఘటించుటకు సౌకర్యము లేర్పడును. ఇదిగాక, రష్యాను జర్మను సేనలు ఖాళీచేసిన యెడల, జర్మనీతో నింకను పోరాటము సాగించుటకు రష్యను లుత్సహింపరను భావముగూడ నాజీనాయకులకుండవచ్చును.

రష్యను నాయకులు జర్మనీతో విడిసంధి అసంభవమని ప్రకటించుచున్నను, జర్మనీలోనికి దండయాత్రను సాగించెద మని ఇంతవరకు ఖచితముగ ప్రకటించియుండలేదు. కనుక నాజీనాయకుల ఆశలు అకారణములని చెప్పుటకు, అపుడే వీలులేదు. నాజీనాయకు లీ సమయమున- జర్మనీ పరాజయమంది, సోయటుసేనలు ఐరోపా దేశములనాక్రమించు నెడల, ప్రపంచమున నొక కమ్యూనిజము విజృంభించి "పాశ్చాత్య నాగరికతను" విరచుకుతినునను భయమునుగూడ వ్యాపింపచేయుచున్నారు. నాజీ ప్రాబల్యము వందున్న రుమేనియా, ఫిన్లండుల విడిసంధి ప్రచారములును, సోవియటుసేనలు తమ దేశమునదిగునో, తాము తటస్థముగ నుందుమని బల్గేరియా ప్రభుత్వము గావించిన ప్రకటనయు, ఇట్టి ప్రచారములోనివే. కాని, బ్రిటిషు ప్రజలుగాని, అమెరికను పౌరులుగాని, ఈ భయమునకు గురియై, "శత్రులు బేషరతుగా లొంగవలె" నను ప్రతిజ్ఞను వదలుకొను సూచన లెక్కడ గనుపింపవు.

## రాయలసీమ నిధి
### 'జన్మభూమి' విరాళము

బొంబయి, సెప్టెంబరు 28:—

'జన్మభూమి' పత్రికల తరపున రాయలసీమ క్షామనివారణనిధికి అమృతలాల్ సేట్ గారు రూ 10 వేలు విరాళముగ నిచ్చిరి.

## దే. ర. చట్టము అమలు
### హితవాద పత్రికాసంపాదకునికి ప్రభుత్వ ఉత్తరువు

నాగపూరు, సెప్టెంబరు 28:—

బెంగాల్ ప్రభుత్వ ఛీఫ్ సెక్రటరీయగు జె. ఆర్. బ్లెయిర్ ఐ. సి. ఎస్. గారు రాజీనామా నిచ్చినట్లు 21 తేదీ హితవాద పత్రికలో ప్రకటింపబడెను. ఈ వార్తను తెలిపిన యతని పేరును, చిరునామను నూరు రోజులలో ప్రభుత్వమువారికి తెలుపవలెనని మ. రా. ప్రభుత్వమువారు దేశరక్షణ చట్టమునందలి 116 (1) సంబంధన ననుసరించి హితవాద పత్రికా సంపాదకుడగు ఏ. డి. మణి గారికి ఉత్తరువులు జారీచేసియున్నారు.

## పత్రికా సంపాదకుల సభవారి అసమ్మతి

నాగపూరు, సెప్టెంబరు 29:—

నిన్న ప్రభుత్వమువారు హితవాద పత్రికా సంపాదకునిపై జారీచేసిన ఉత్తరువును అ. భా. పత్రికా సంపాదకుల సభయొక్క రాష్ట్రీయశాఖవారు విచారించి తమకు యేతావు నుండి వార్త వచ్చెనో ఒక పత్రికా సంపాదకు డు తెలుపుట ప్రజాక్షేమమునకు భంగకరమని కూ, రాష్ట్రీయ ప్రెస్ అడ్వయిజరీ కమిటీవారు సలహానిచ్చుటకు సర్వదా సిద్ధముగా నున్నను వారి సలహా గైకొనబడియుండలేదనియు అభిప్రాయపడిరి. ప్రభుత్వమువారి చర్యను ఖండించుచు సభవారీక్రిందితీర్మానము గావించిరి:—

వార్తను ప్రచురించినందుపు సంపూర్ణ బాధ్యతను గైకొన పత్రికాసంపాదకుడు సిద్ధముగా నున్నప్పుడు తన కెవ్వరు వార్త తెలిపిరో బయటపెట్టవలెనని ఉత్తరువు చేయుట పత్రికా రచయితల నైతిక విధులకు విరుద్ధము. ఏతావునుండి వార్త వచ్చెనో పత్రికాధిపతి బయటపెట్టుట ప్రజాక్షేమమునకు విరుద్ధము. బ్లెయిరుగారి రాజీనామా వార్తను పత్రికలో ప్రకటించుట ప్రజాక్షేమకరము. మద్రాసులో ప్రచురింపబడు హిందూ పత్రికవారు ఈ వార్తను హితవాదపత్రికనుండి తమ పత్రికలో నెక్కించుకొనిరి. యిట్టి స్థితిగతులలోనే రాజీనామా నిచ్చిన మూన్ గారి విషయమై కలకత్తా స్టేట్సుమెన పత్రిక వ్యాఖ్యానము గావించెను. అ. భా. పత్రికా సంపాదకుల స్థాయిసంఘసభవారు ఈ విషయమును విచారింపవలెనని సభవారు కోరుచున్నారు.

## పత్రికల హక్కులు
### సర్ ఫ్రాంసిస్‌లో వ్యవహారం

బొంబయి, సెప్టెంబరు 28:—

బొంబై సెంటినల్ సంపాదకులు శ్రీ బి. జి. హార్నిమన్ గారు అప్పీలులో సెక్రెటరీగారు ఫోరంపత్రికా సంపాదకులు విందునిచ్చారు. పైమ్సు ఆఫ్ ఇండియా సంపాదకులు సర్ ఫ్రాంసిస్‌లోగారు ఆ సందర్భంలో మాట్లాడుతూ ఇల్లా చెప్పారు:—న్యాయనిర్వహణమునకు అడ్డురాకుండునంతవరకు కోర్టు ధిక్కారనేర ఆరోపణలు, విచారణలు సమంజసమేకాని అ ఆయుధము చేతిలోనున్నదిగదా అని న్యాయసమ్మతమైన విమర్శనుగూడా న్యాయస్థానములు అణచివైచుట తప్పిదము. పత్రికలు ప్రజల కష్టనిష్ఠురముల తెలుపునవి. వారి ప్రతినిధులివి. ఒక వ్యక్తికన్న వార్తాపత్రికకు ఎక్కువ హక్కులు లేవు. అందువల్ల హార్నిమన్ గారి విజయము ప్రజాహక్కుల విజయమే. ప్రపంచమం దేసంస్థగాని అది న్యాయసంస్థగానిండు సహేతుకమైన విమర్శకు అతీతము గాదు.

హార్నిమన్ గారు ఉచితరీతిని సమాధానమిచ్చి దేవదాస్ గాంధిగారి కేసులోగూడా ప్రీసిడెన్సీలువారు తమ న్యాయ విచక్షణను చక్కగా వినియోగించెదరని ఆశించిరి.

## మార్షలు సేనాని నియామక వార్త
### రూజువెల్టు అధ్యక్షుడు ధృవపరుచలేదు

వాషింగ్టన్, సెప్టెంబరు 28:—

ఆంగ్లో అమెరికను సేనలకు ప్రధాన సేనానిగా జార్జి మార్షలుగారు నియమింపబడునారను వార్తను ధృవపరచుటకుగాని కాదనుటకుగాని రూజువెల్టు అధ్యక్షుడు నిరాకరించి అట్టి ఆలోచన జరుగుచున్నట్లు మాత్రం సూచించిరి.

## భారతపత్రికల సంపాదకుల సంఘస్థాయిసంఘసభ

ఢిల్లీ, సెప్టెంబరు 30:—

భారత పత్రికల సంపాదకుల సంఘం స్థాయిసంఘసభ అక్టోబరునెల 20 వ తేదీన పగలు 11 గంటలకు ఢిల్లీలో హిందూస్తాను టైమ్సు పత్రిక కార్యాలయంలో జరుగునందు కార్యదర్శి జె. ఎస్. సాహనీగారు ప్రకటించారు.

## బ్రిటిషు వ్యాపారస్థుల ధర్మం
### భారతవాణిజ్యసంఘాధ్యక్షుని విన్నపం

కలకత్తా, సెప్టెంబరు 29:—

భారతదేశంలోని విషమస్థితిని బ్రిటిషు ప్రభుత్వాని కెరిగించవలసిందిగా భారతదేశంలోని బ్రిటిషు వ్యాపారస్థులకు భారత వాణిజ్యసంఘాధ్యక్షులు ఎం. ఎల్. పాగారు బాంబరు రెండవ సామాన్య సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు. "భారతదేశం అంతటా అంతులేనిఆసంతృప్తి ప్రబలియుండగా భారతదేశాన్ని పీఠంగా చేసుకొని శత్రువుపై బ్రిటిషువారు విజృంభించదలచుకున్నారు. ప్రస్తుత ప్రతిబంధనను పరిష్కరించవలసిందని ప్రముఖనాయకులు ఎంగెత్తి చాటుతున్నారు. ఇప్పట్టున ఇండియా, బ్రిటనులమధ్య సౌమ్యసంబంధం నెలకొల్పటానికి భారతదేశంలో ఉన్న బ్రిటిషు వ్యాపారస్థులు ఈ మాత్రం సహాయం చెయ్యటం అవసరం."

### ఆర్థిక పరిష్కారం

ఇండియానుంచి బర్మాపై బ్రిటిషువారు వండెత్తిపోయేముందర ఇండియాకు బ్రిటనకు ఉండే లావాదేవీల పరిష్కారం ఉభయంగా జరగాలి. భారతదేశంపై అనవసర ఖర్చులు రుద్దివచో భారతీయు లెంతమాత్రం సహించరు.

భారతీయులకు స్వపరిపాలన ఇవ్వటానికి అంతా కలసిరావాలని బ్రిటను అనటం ఏమీ ఇవ్వటానికి ఇష్టంలే దన్నమాట. దేశానికి ఇస్తాను సంప్రాప్తించిన దురవస్థను పోద్రోలటానికి దేశనాయకులే సమర్థులు.

## సింహళంలో సైనికుల దుర్నడత
### సెట్టుకొన్సిలు ఆందోళన

కొలంబో, సెప్టెంబరు 24:—

సామ్రాజ్యసేనలోని కొందరు దుర్నడతతో ముస్గురు పౌరులను కాల్చివేసినందుకు సింహళంసెట్టుకొన్సిలువారు ఆందోళనను వెల్లడించుచూ చీఫ్ సెక్రెటరీయు, దేశాంతంత్రియు వీరు శిక్షణతో యేలనున్నట్లు మాడనోరుచున్నారను తీర్మానమును ఆమోదించిరి.

ప్రతిపాదకులు జయవర్ధన్ గారు తనసియోజకవర్గములో ఇద్దరు స్త్రీలను, ఒక పురుషుని సైనికులు కాల్చివేసిరనీ, తూర్పు ఆఫ్రికా సేనలు పౌరులన్న పదపడి స్త్రీలన్న యిట్టి దౌష్ట్యమును చూపుల కిది ప్రదర్శనయు గాదనిరి.

ప్రధాన కార్యదర్శి అట్టి దుష్టు చర్యను ఖండించుచూ, ఈ విషయమై పౌరసైనిక అధికారులు విచారణ సలుపుచున్నారనీ, సంఘటన జరిగిన శిబిరప్రాంతమున తుపాకుల కాల్పు వీలులేకుండ ఆగడియలు తీసివేయబడెనని దెలిపిరి.

### రెడుపర్టుల విడుదల

పెషావరు, సెప్టెంబరు 29:—

ఈవారాళ పొద్దున్న పెషావరు జయిలులోనుంచి డాక్టరు ఖాను సాహెబు గారి కుమారుడు ఖాను వొబీదుల్లాగారిని మరి 19 మంది రెడుషర్టులను వదిలేశారు. నిన్నన డేరాయిస్మాయిలుఖాను జయిలులో నుంచి 87 మందిని వదిలేశారు. వీరందరున్ను యీ వారాళపొద్దున్న పెషావరువచ్చారు. సరిహద్దు రాష్ట్రంలో ముస్లింలీగు మంత్రివర్గం యేర్పడ్డది మొదలు నేటివరకు 1500 మంది రెడుషర్టులను వదిలేశారు.

### శ్రీ వక్షవగారి అస్వస్థత

బొంబాయి, సెప్టెంబరు 29:—

రాజప్రతినిధి కార్యసంఘ సభ్యుడు గౌ॥ సర్ జ్వాలాప్రసాదు శ్రీ వక్షవగారిప్పుడు బొంబాయిలో వున్నారు. వీరికి కొద్దిగా జబ్బుచేసింది గనక వీరు కొన్నిరోజులవరకున్ను యెట్టి కార్యక్రమమును జరుపరు.

### అమెరికా ప్రయాణికుల విమానం కూలినది

ఢిల్లీ, సెప్టెంబరు 29:—

ఒక అమెరికా ప్రయాణికుల విమానం గత మంగళవారంనాడు కలకత్తా సమీపంలో కిందపడింది. అందువల్ల దానిలో వున్న 20 మంది ప్రయాణికులు చనిపోయారు. వీరిలో అమెరికా సంయుక్త రాష్ట్రాలకు చేరిన ఆఫీసరులన్ను యితరులన్నుకూడా వున్నారు.

### పోస్టాఫీసు సేవింగ్సు బాంకీ వడ్డీరేటు హెచ్చుదల

ఢిల్లీ, సెప్టెం 29:—

పోస్టాఫీసులలో సేవింగ్సు బాంకి అక్కౌంటులో ప్రజలు దాచుకొనిన మొత్తాలు యేతేదీని కూడా 200 రూపాయలకు తగ్గకుండా వుండేయెడల ఆ మొత్తాలకు ఎల్లుండి (1-10-43) నుంచి వడ్డీరేటును సాలుకు 100 కి 2 వంతున హెచ్చిస్తారని ప్రభుత్వంవారు ప్రకటించారు.

## యుద్ధపర్యంతమూ అధికారం ఇవ్వరాదు
### హాలిఫాక్సు అభిప్రాయం

వాషింగటన్, సెప్టెంబరు 28:—

అమెరికాలోని బ్రిటిషురాయబారి హాలిఫాక్సుప్రభువు "భారతదేశం నిన్న-ఇవాళ, రేపు" అనే శీర్షికను నేషనల్ జ్యాగ్రఫికల్ మేగజిన్ అక్టోబరు సంచికలో వ్రాస్తూ ఇల్లా తెలిపారు:—సమర్థంగా ఒక ప్రభుత్వం పరిపాలన నెరపందే ఉన్న ప్రభుత్వం తప్పుకోవటంవల్ల వచ్చే అనర్థాలు గుర్తించాలి. భారతదేశంలో సహనం, ఏకీభావం వృద్ధిపొందటమ్మే బ్రిటిషు అధికార నిర్వహణయొక్క తాత్పర్యం. భారతదేశ భద్రతను పెంచి, ఆర్థికంగా ఉన్నతస్థితికి తేవటమే బ్రిటను లక్ష్యం. 140 ఏండ్లుగ బ్రిటిషుపాలకులు సేనలు ఇందుకే కృషి చేశారు. క్రిప్సు ప్రతిపాదనలను భారతదేశం నిరాకరించింది. యుద్ధపర్యంతమూ బ్రిటను ఇండియారక్షణకే ప్రథమస్థానం ఇస్తుంది. అందువల్ల వెంటనే బ్రిటను తనఅధికారాన్ని ఇండియాకు ఇవ్వటానికి వీలులేదని స్పష్టంగా తెలిపి ఉంది.

## జర్మనీకి ఇటలీ నుంచి 4 లక్షల కార్మికులు
### ఉత్తర ఇటలీలో సంక్షోభం

లండన్, సెప్టెంబరు 29:—

ఇటలీనుంచి 4 లక్షలమంది కార్మికులు జర్మనీలో పనిచేయుటకై పంపబడిరి. నిరాయుధులుగా చేయబడిన ఇటాలియను సైనికులు చాలామంది జర్మనీకి కార్మికులుగా పంపబడుచున్నారు. నేపిల్సు నగర ప్రాంతాలలో ప్రజలకు ఆహారవస్తువుల సప్లయిలు లేవు. ఇటలీలోని ఫ్యాక్టరీలు జర్మను అధికారుల వశమందున్నవి.

స్పెజాలోను ట్యూరినులోను ప్రజలు అచటి అధికారులపై తిరుగుబాటుచేయుచున్నారు. ఆ నగరములలో బాంబులు కొన్ని పేలినవి. కొందరు జనులు హతులైరి, అని స్విట్జర్లాండు పత్రిక ప్రకటించెను.

## ప్రకటన

ద్వారకా తిరుమల దేవస్థానం,
శ్రీ వేంకటాచల స్వామివారి ఆశ్వయుజ కళ్యాణ మహోత్సవములు

ద్వారకా తిరుమల గ్రామములో శోభచేసియున్న శ్రీ వేంకటాచల స్వామివారి ఆశ్వయుజ కళ్యాణమహోత్సవములు స్వభానునామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ యేకాదశి మొదలు బహుళ తదియ ఆఖరువరకు అనగా ది 10-10-43 మొదలు 16-10-43 ఆఖరు వరకు యీ క్రింద తెలియచేయబడిన కార్యక్రమము ప్రకారం మహావైభవముగా జరిపించబడును. కావున భక్తులెల్లరు విచ్చేసి శ్రీ స్వామివారి అనుగ్రహపాత్రులగుటకు కోరబడుచున్నారు.

కార్యక్రమం

10-10-43 ధ్వజారోహణ.
11 10-43 శేషవాహనోత్సవం.
12-10-43 హనుమంత వాహనోత్సవం.
13-10-43 కళ్యాణ వుత్సవము.
14-10-43 రథోత్సవము.
15-10-43 చక్రవారి వుత్సవం.
16-10-43 ప్రదక్షణోత్సవము.

ఇట్లు మీ సేవాపరుడు,
లరక లక్ష్మణస్వామి, మేనేజరు,
డి. టి. దేవస్థానం.
శ్రీ రాజాసూరానేని పార్థసారథి రావు బహద్దుర్ జమీందార్.
ట్రస్టీ, దేవస్థానం ఆఫీసు, ద్వారకా తిరుమల.

## నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే
ఈ రైల్వేతాలూకు బ్రాడ్‌గేజి, మీటరుగేజిలమీద కొన్ని రైల్లరాకపోకలలో 1943 సం॥ అక్టోబరు 1 వ తేదీ లగాయతు,మార్పులుచేయబడును. మార్పులుగల షీట్ టైంటేబిల్సు అన్ని స్టేషన్లలోనూ ప్రదర్శింపబడియున్నవి. మార్పులుగల కాలపట్టికలు స్టేషనులలో అమ్మబడును.

## కావలెను

టెక్నికల్ ట్రెయినింగు సెంటరులో ఫిట్టర్లకు, మిస్త్రీ ఇన్‌స్ట్రక్టరుగా పని చేయుటకు, తెలుగు మాతృభాషగా గలిగి, యోగ్యతలుగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము రు. 70-10-120. వివరములకు:—రి వరెండు జి., సమ్మర్ ఫీల్డు హౌస్, సూపరింటెండెంటు, యు. యల్. సి. యం. ఇండస్ట్రియల్ స్కూలు, గుంటూరు.

## వేలం నోటీసు

విజయనగరం యెస్టేటు చీపురుపల్లి

తాణాస్థలం తాణాల యీదిగువ నుదహరించిన గ్రామాదులలోని బంజరుభూములు మెట్టసాగుకు అందుల సాగుహక్కు నజరానాకు చీపురుపల్లి మకాంలో 2-10-43 తేదీని రణస్థలం మకాంలో 4-10-43 తేదీని బహిరంగంగా వేలం వేయబడును. కావలసిన భోగట్టాకు శ్రీయెస్టేటు కలక్టరువారికి లేక తాణా అమీను గారికిగాని వ్రాయవలెను.

చీపురుపల్లి తాణా

| | | యా. | సెం. |
|---|---|---|---|
| (1) పాతకుంకాం | ... | 49 | 21 |

రణస్థల్లం తాణా

| | | యా. | సెం. |
|---|---|---|---|
| (1) తెప్పలవల్స | ... | 46 | 09 |
| (2) కోటిపాలెం | ... | 37 | 83 |
| (3) లావేరు | ... | 56 | 87 |
| (4) ఆర్తమూరు | ... | 67 | 75 |
| (5) నుకువాడ | ... | 88 | 56 |

(సం.) కె. ఎస్. అనంతరామన్,
ఐ.సి.ఎస్., ఎస్టేటు కలక్టరు.


పెప్సిన్

చిన్నడాక్టరు - స్వదేశీవస్తువు

దీనిని రుద్దినయెడల గజ్జి, గాయములు, పుండ్లు, నారిపుండ్లు, కరపాణి, చెప్పకాట్లు, మొటిమలు (PIMPLES), బొబ్బలు, కత్తిగాయములు, తామర మొదలైనవి మాయమగును. ఇది రక్తస్రావమును నిలిపి నొప్పిని పోగొట్టును. ఇంతేకాక ఇంద్రజాలమువలె తేలువిషమును పోగొట్టును.
½ ఔన్సు రు. 0-14-0. ¼ ఔన్సు రు 0-8-0.
అన్ని అంగళ్లలోను దొరకును.
ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,
చికేపేట—బెంగుళూరు సిటి.

వెలవని గ్యారంటీరంగునూలు
యే నెంబరుకైనా మాకు వ్రాయుడు
ఏ. ఆర్. పి. సారథి,
రాంనాడ్ రోడు - - - మధుర.

ఒకేసారి రెండు కేంద్రాలలో గొప్ప విడుదల
న్యూ గ్లోబ్ మద్రాసు. ★ న్యూ గ్లోబ్ బెంగుళూరు.
ది. 1943 అక్టోబరు 1-వ తేదీ శుక్రవారం నుంచి
WALTER WANGER వారి ప్రొడక్షన్
"ARABIAN NIGHTS"
SABU, JON HALL, MARIA MONTE ప్రధాన టెక్నికలర్ చిత్రము
మరా:—బొంబాయి, కలకత్తాలో చూపబడుచున్నది. ఇంతవరకు ఇండియాలో, ఏ థియేటరులోను, ఏ చిత్రము యింతకు గొప్పగా ప్రదర్శింపబడలేదు.
అడ్వాన్సు బుక్కింగులు నడుచుచున్నవి. ప్రదర్శన లోపలను, మరి 1-2 క్లాసులలోను ఒకే దినమునను.
న్యూ గ్లోబ్ మద్రాసు 1943 అక్టోబరు, 1-వ తేదీ శుక్రవారంనాడు 4 ఆటలు.
ఉదయం గం. 10-30, మ॥ గం. 3-30, సా॥ 6-30, రా॥ 9-30 లకు.
రవి, ఆది, మంగళ, బుధవారాలలో 3 ఆటలు; మ॥ గం. 3-30, సా॥ 6-30, రా॥ 9-30 లకు.
యితర రోజులలో మ॥ గం. 3-30, సా॥ 6-30 లకు.

## మదరాసు ధరలు

### వేరుసెనగ

మద్రాసు, సెప్టెంబరు 30:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

| | | |
|---|---|---|
| క్రొత్తరకం మెషీనుపప్పు | ఆఫీసురకం | |
| ,, ,, ,, | 80-8-0 | 82-0-0 |
| ,, బజారుధర ,, | 83-0-0 | 84-0-0 |
| వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు | | |
| గలది 1-కి చెక్కురకం | | స్టాకులేదు |
| ఎక్సుపెల్లర్ | 172-8-0 | 173-0-0 |
| టెంకాయనూనె 38 పౌనులు గల | | |
| డబ్బా 1-కి | | 16-6-9 |
| ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు | | |
| పర్ ఇంగ్లీషు కొండి 500 పౌ | | |
| నులు గలది 1-వరకం | | 210-0-0 |

### చక్కెర

| | | |
|---|---|---|
| కాన్పూరు | 48-15-8 | 46-5-[illegible] |

### బంగారు వెండి ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 30.— 1-0 కం

| | | |
|---|---|---|
| సవరను 1-కి | (టోకు ధర) | 54 0-[illegible] |
| సవరను 1-కి | (చిల్లర ధర) | 54-4-0 |
| పెట్లా బంగారు | (తులం) | 77-8-[illegible] |
| గోల్డు మూసా తు 1-కి | | 76-12-0 |
| సీమవెండి తులము 100-కి | (రెడి) | 123 8-0 |
| వెండి తులం 1-కి | | 1.4-0 |

## ధాన్యపు ధరలు

మద్రాసు, సెప్టెంబరు 30:—

| | | |
|---|---|---|
| కందిపప్పు (ఆగ్రా) | 195 పౌ | స్టాకులేదు |
| పంజాబు సెనగలు | 205 | 31-0-9 |
| ,, సెనగపప్పు | 215 | 36-4-9 37-0-9 |
| హిందుస్తాన్ సెనగలు | 205 | స్టాకులేదు |
| ,, సెనగపప్పు | 205 | ,, |
| పత్తాణి (205 పౌ) | 30-8-9 | 31-0-9 |
| కందులు (205 పౌ) | | 26-0-9 |
| ఉద్దులు (225 పౌ) | | 30-8-9 |

—

## రైళ్ల రాకపోకలు

సెంట్రల్ యం. యస్. యం. రైల్వే

1943 సం॥ అక్టోబరు నెల 1-వ తేదీ

| బండ్లపేరు | బయలుదేరువేళ | వచ్చువేళ |
|---|---|---|
| కలకత్తా మెయిలు | సా. 6 5 | ఉ. 9 20 |
| గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్ | ఉ. 7 40 | రా 7 35 |
| వాల్తేరు ప్యాసింజరు | ఉ. 8 50 | ఉ. 11 45 |
| ,, ప్యాసింజరు | సా. 6 25 | రా. 7 15 |
| బొంబాయి మెయిలు | సా. 6 35 | ఉ. 6 35 |
| ,, ఎక్స్‌ప్రెస్ | ఉ. 7 25 | రా 6 50 |
| రేణిగుంట, ప్యాసింజరు | — | ఉ. 9 50 |
| బెంగ్లూరు మెయిలు | రా. 8 20 | ఉ. 6 20 |
| బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్ | మ. 10 45 | మ. 4 55 |
| బెంగ్లూరు ప్యాసింజరు | ఉ. 6 0 | రా. 10 0 |
| బెంగ్లూరు ప్యాసింజరు | రా. 9 5 | ఉ. 5 55 |
| అర్కోణం ప్యాసింజరు | సా. 5 30 | — |

యస్. ఐ. రైల్వే సెంట్రల్

| | | |
|---|---|---|
| నీలగిరి ఎక్స్‌ప్రెస్ | రా. 8 5 | ఉ. 6 50 |
| మల-కొ. ఎక్స్‌ప్రెస్ | రా. 7 10 | ఉ. 7 15 |

## గాయక సార్వభౌమ పారుపల్లి రామకృష్ణయ్యగారు

### బెజవాడలో గొప్ప సన్మానం

బెజవాడ, సెప్టెంబరు 27:—

గాయకసార్వభౌమ శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారి షష్టి అబ్దపూర్తి మహోత్సవం ఇవ్వటం అతివైభవముగా జరిగెను. నిన్న బుధవారం ఏనుగ అంబారిమీద గాయక సార్వభౌముని ఆసీనులు జేసి కోచిబండ్లలో అధ్యక్షుల నుంచి గొప్ప వూరేగింపు మేళతాళములతో జరిపిరి, సాయంత్రం శ్రీరామ క్లబ్బునందు అల్పాహారవిందు ఏర్పాటు చేయబడెను. తర్వాత లక్ష్మీటాకీసు హాలునందు గొప్ప సభ జరుపబడెను.

మద్రాసుయూనివర్సిటీ సంగీత శాఖాధిపతి అగు ప్రొఫెసర్ పి. సాంబమూర్తి అయ్యర్ బి. ఎ. బి. యల్. గారు సభకు అధ్యక్షత వహించిరి. శ్రీ వుయ్యూరురాజాగారు సభ ప్రారంభోత్సవము జరిపిరి. ఆహ్వానసంఘ కార్యదర్శి మద్దాలి వెంకట శివశర్మగారు సభకు రాజాలక సభ జయప్రదముగా జరుగవలసినదిగా కోరుచూ జాబు వ్రాసిరి. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు, సర్ ఎస్. రాధాకృష్ణన్, భావరాజు కృష్ణారావుగారు, ఆల్ ఇండియా రేడియోవారు మొదలగు వారు పంపిన సందేశములను చదివిరి. సభయందు బెజవాడ మున్సిపాలిటీవారు సన్మానపత్రము సమర్పించిరి.

తరువాత ఆహ్వాన సంఘమువారు భీవరం సంఘమువారు సన్మాన పత్రముల సమర్పించిరి. జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు, పోలవరపు రామచంద్రరావుగారు, సంటు శ్రీనివాసశర్మగారు, కారుమూరి నరసింహమూర్తిగారు, సుసర్ల కృష్ణబ్రహ్మశాస్త్రిగారు, యం. రామానుజాచారిగారి పుష్పవర్షం కురిపించిరి.

ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీ శ్రీ చల్లపల్లి రాజాగారు రాజాలనందున వారి వ్రాత పంపిన పుష్పవ్యాసమును శ్రీ దోర్బల శేషాద్రిశాస్త్రిగారు చదివిరి. అందరి శ్రీ గాయక సార్వభౌములు తమ ఎస్టేటందు జన్మించి ఇంత పేరు ప్రఖ్యాతులు గడించినందులకు వారిని అభినందించుచూ అందుకు తాము సంతసించుచున్నామనిరి.

సభా ప్రారంభము చేయుచు శ్రీ వుయ్యూరు జమీందారి శ్రీ గాయక సార్వభౌములు అభ్యసించి విద్య చాలా గొప్పదనియు వారు ప్రముఖులు, పండితులు రాజులచే సన్మానింపబడినదియు చెప్పిరి.

### అధ్యక్షుని వ్యాసంగం

మిమ్మట అధ్యక్షులు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి:—

వీరు సంగీతవిద్వాంసులలో మేటి. వీరు సంగీత సంప్రదాయ పద్ధతిని తప్పకుండా అనుసరించుచున్నారు. వీరి పాండిత్యవిషయము తెలుసుకొనవలెనంటే వీరు జరుపు కొన్ని సభలకు వెళ్లితేనేగాని ఒకటిరెండుసభలకు వెళ్లితే తెలియదు. ఆంధ్రదేశంలో చాలామంది గొప్పగొప్ప సంగీత విద్వాంసులు పుట్టివున్నారు. అందుకు నిదర్శనము తాళ్లపాకవారు, రామదాసు, వీరలుచాలును. క్షేత్రయ్య, కృష్ణయ్యలు ఈ కృష్ణాజిల్లాలో జన్మించిరి. కృష్ణలీలా తరంగిణిని వ్రాసిన నారాయణ తీర్థులవారు ఈ జిల్లాలో ముప్పదిసంవత్సరములు వుండి ఇప్పుడు ఈ గాయక సార్వభౌములు ఈ జిల్లాయందు జన్మించినారు. వీరు గాక చాలామంది వాగ్గేయకారులు, లక్షణకారులు ఆంధ్రదేశమందు జన్మించిరి. వీరిగానంసంతోషమును విజ్ఞానమునుకూడ కలిగిస్తూ వుంటుంది. గానము సమస్తప్రజలకు కూడా మాతృభాషయే. గాయకులకు ప్రపంచంలో అన్నిదేశాలలోను కూడా పూజ్యతలు కలుగుతుంది. ఇండియాలో ప్రభుత్వంవారు కూడా గాయకులను గౌరవించడానికి తగిన సమయం యిప్పుడు వచ్చింది.

### కచ్చేరిధర్మం

పంతులుగారు చెల్లప్పుడు కచేరీధర్మ సంప్రదాయము నేర్పుచేయుచున్నారు. దక్షిణభారతదేశంలో గానసభలను జరిపేవిద్వాంసులందరికిన్నీ కచేరీధర్మము యొక్క ఉన్నతాశయములకును ఉదారభావముతో కూడిన ఆశయములకున్న భంగం కలగకుండాచూడం ముఖ్యకర్తవ్యమై వున్నది. గానసభ కార్యక్రమములో ముఖ్యమైన అంశములలో వేటినికూడా వీరు వదలివేయగూడదు.

మనోధర్మ సంగీతమునకు రాగాలాపన, తాన, పల్లవి, నెరవలు, కల్పన, స్వరములు మొదలైన్నీ కూడా ముఖ్యాంగములే, దాక్షిణాత్య గానకళ వీటిని ప్రపంచ గానానికి ప్రసాదించింది. వీటి నన్నిటినికూడా కచేరీలో మాత్రమే ప్రజలు వినగలుగుతారనుకో పాటకచేరీలు ఆకలంకమైన గాన కళను ప్రజలు అనుభవించలేరు. వీరు కొనివచ్చేవాదసభకే గాని యిది కేవలం వినోదమును మాత్రమే కలిగించే సభలు కావు. సంగీతంలో ప్రవేశం గలవారు కూడ ఈ సభలలో చాలా కొత్త విషయాలు తెలుసుకోగలుగుతూవుంటారు. వీటినినురించి పిమ్మట వీరు ఆలోచిస్తూ వుంటారు. సంగీతవిద్వాంసులు పామరజనరంజకమైన పాటలను కూడా తమ సభలలో పాడుతూవుండవలెనని సభ్యులు దానిని బలంతపెట్టగూడదు. పామరజనరంజకములైన పాటలను పాడేస్థలాలు యిప్పుడు మిక్కిలి హెచ్చుగానే వున్నాయి. గాయక శాస్త్రపట్టుగా సంగీతమును పాడి వారి పాటకచేరీలలో వీటికి ప్రవేశం వుండగూడదు. ఈలాంటి సభలలోకూడా యివి ఆక్రమించగూడదు. కచేరీపద్ధతికి లేశమైనా భంగం కలుగకూడదు. ఇది ఆకలంకస్థితిలోనే వుండవలెను.

ఈ సంగీతవిద్యకు జాతిమత వివక్షతలులేవు. రూపాభేదం లేదు. విద్వత్తుగలవారే మహానుభావులు. పాశ్చాత్య దేశములందు సంగీత విద్వాంసులను ప్రభుత్వమువారు బిరుదులిచ్చి గౌరవించుచున్నారు. అచ్చట సంగీత విద్వాంసునికి ఒకవారంలో వచ్చు ఆదాయము ఇచ్చట ఒక సంవత్సరములోకూడ వచ్చుటలేదు. దేశం నాగరికతగల దేశమని మనము అనుకొనుచున్నది. ఎట్లు? తివ దేశమునందు గల మహామహులను పండితులను సన్మానించి వారిని గౌరవించునో ఆ దేశమే నాగరికతగల దేశముగా భావించబడుచున్నది. ఈ బెజవాడ మునిసిపాలిటీవారి పద్ధతిను ఇచ్చటమేగాక గాయక సార్వభౌముల పేరు చిరస్థాయిగా యుండగలందులకు వారిపేర పార్కుగాని పేటగా పెట్టవలెనని కోరుచున్నాను. ఈ సమయమందు శ్రీ చల్లపల్లి రాజాగారిచే బహుమతి నేయబడిన సువర్ణకంకణము శరభయ్య కోటయ్యగార్లచే బహుమతి చేయబడి వండిచే పొందిగిన కర్ర బహుమతి చేయబడెను.

### గాయకసార్వభౌముని జవాబు

గాయకసార్వభౌములు వీరందరికి జవాబు చెప్పుచూ తాము తమ గురువరేణ్యులగు దక్షిణామూర్తిశాస్త్రులుగారు చల్లపల్లి ఎస్టేటులో పుట్టితి మనియు బెజవాడకు ముప్పది సంవత్సరముల క్రిందట శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి ప్రోత్సాహము వలన వచ్చితిమనియు, అప్పటినుండి యిచ్చటనుంటిమని చెప్పుచూ ఈ సత్కారము చేసినందులకు అందరికిని వందనములు అర్పించిరి. ఈ చేసినసన్మానము లన్నియు తమ గురువులకు అర్పణచేయుచున్నామని చెప్పిరి. ఈ సంగీతవిద్యకు యిదివరకు రాజాఆదరణ లేక శిథిలమైపోయినది. ఇప్పుడు చల్లపల్లి రాజాగారు, వుయ్యూరురాజాగారు, గంపలగూడెం రాజాగారు ఈ ముగ్గురు త్రిమూర్తులవలె ఆదరించుచున్నందున యికముందు అభివృద్ధి కాగలదని. సంగీతవిద్యవలన ఐహిక ఆముష్మికఫలములు కలగుటయేగాక ఆనందమునకు కూడ తావుకలదని చెప్పిరి. ఆఖరున బుంద్దా వెంకటశివశర్మగారి వందనములతో సభ ముగించబడెను.

## స్థానిక వార్తలు

### పూండి రిజర్వాయరు నామకరణం

చెన్నపురి, సెప్టెంబరు 29:—

పూండి రిజర్వాయరు నామకరణ సందర్భాన మేయరు సి. తాడులింగమొదల్యారు అధ్యక్షతన మద్రాసు కార్పొరేషను ప్రత్యేకసమావేశం మూడవసారి నిన్న సాయంత్రం రిప్పన్ భవనాల్లో జరిగింది. పూండి రిజర్వాయరుకు సత్యమూర్తి సాగర్ అని పేరు పెట్టాలని శ్రీ వెంకటస్వామినాయుడుగారు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగ కె. ఎస్. రంగారావుగారు బలపరచారు. హమీద్ ఖాన్, గోపతి నారాయణస్వామిచెట్టిగారలు తీర్మానాన్ని ప్రతిఘటించారు. త్యాగరాయనగరానికి త్యాగరాజచెట్టిగారి పేరుపెట్టినపుడు కాంగ్రెసువారు అభ్యంతరం చెప్పలేదు. కాబట్టి దీనికి అంతలేవా రెందుకు అభ్యంతరం చెప్పాలో తమకు తెలియలేదన్నారు. చివరకు నాయుడుగారి తీర్మానానికి అనుకూలంగా 18 గురు ప్రతికూలంగా 36 గురు ఓటుచెయ్యటంవల్ల తీర్మానం వీగిపోయింది.

తరువాత సామాన్యసమావేశం జరిగి నిత్య వృత్యానికి సంబంధించిన వ్యవహారాలు చూచుకున్నారు.

### రాకపోకలు

భారత ప్రభుత్వ విదేశాంగ భారతీయ శాఖ కార్యదర్శి జి. యస్. బోజ్జన్‌గారు నిన్న రాత్రి తిరుచునాపల్లి వెళ్లారు.

సి. కె. విజయరాఘవన్ (స్థానిక సంస్థల శాఖ కార్యదర్శి)గారు నిన్న ఊటీనుంచి వచ్చారు.

శ్రీ డి భీమరావు డెప్టి పోస్టుమాస్టర్ జనరల్ నిన్న జాగరూరునుంచి వచ్చారు.

### ఆనీబిసెంటు జన్మదినోత్సవము

వై. యం. ఐ. ఏ. స్థానికులు ఆనీబిసెంటమ్మ జన్మదినోత్సవము రేపు అక్టోబరు 1 వ తేదీ సాయంకాలము 5-45 గంటలకు గోకలేహాలులో శ్రీ యన్. గోపాలస్వామిఅయ్యంగారు అధ్యక్షతను జరుగును.

### ఉద్యోగుల మార్పులు

ఆర్. లక్ష్మణయ్యరుగారు, పబ్లికు హెల్తు డిజిక్యూటివు ఇంజనీరుగ నియమింపబడిరి.

కె. ఆర్. అప్పలాచారిగారు, దత్తి మండలముల కాలేజీ అసిస్టెంటు లెక్చరరు నరసాపేట టీచర్సుకాలేజీ లెక్చరరుగ నియమింపబడిరి.

టి. నమశివాయంగారు, సైదాపేట టీచర్సుకాలేజీ వైస్‌ప్రిన్సిపాలుగ నియమింపబడిరి.

### బస్సురేట్లు పెంచుట

మదరాసులో బస్సుల కంపెనీలవారు త్వరలో రేట్లు పెంచుటకు ఆలోచించుచున్నారని తెలియుచున్నది. సిటీ మోటార్సు, ఎస్. ఐ. బి. టి. కంపెనీవారు రేట్లు పెంచుటకు నిశ్చయించిరి. మిక్కిలిన కంపెనీల వారు కూడ త్వరలో నిశ్చయించి ప్రకటన గావింపనున్నారు. కనీసరేటు 0-1-0 గను, తక్కిన రేట్లపై చెరికొనీ పెంచబడును. ట్రాములరేట్లు పెంచబడవని తెలియుచున్నది.

### నర్మదా పురుకుత్సీయం

సర్. ఎస్. రాధాకృష్ణన్‌గారి సమక్షాన ఆంధ్రవిజ్ఞానసమితివారు గ్రంథాలయంలో సంస్కృత వి. పి. హాలులో కీ॥ శే॥ పానుగంటి లక్ష్మీనరసింహారావుగారు రచించిన నర్మదా పురుకుత్సీయాన్ని ప్రదర్శించారు. పుగ పత్నుడు శ్రీ మహావీర్ సింగ్, నర్మద శ్రీమతి కె. హేమలత, విశ్వామిత్రుడు, డా॥ సీతాపతి మున్నగువారలు నటించారు. అత్యుత్తమంగా నటించారని మహావీర్ సింగ్‌గారికి ఒకరు బంగారు పతకాన్ని ఇచ్చేటట్లు కార్యదర్శి ప్రకటించారు.

### డిటిన్యూల అస్వస్థత

శ్రీ అన్నాప్రగడ కామేశ్వరరావుగారు బాబూరావుగారు (తెనాలి), సుబ్రహ్మణ్య శర్మ, కందస్వామిపిళ్లై, సుసర్ల సూర్యప్రకాశరావుగార్లు డిటిన్యూలు అస్వస్థులుగ నున్నందున వేలూరు జెయిలునుండి మదరాసు జనరలు ఆస్పత్రికి రప్పింపబడి చికిత్స నొందుచున్నారు.

### తిరుపతి - తిరుమల బసు సర్వీసు

తిరుపతి - సెప్టెంబరు 29:—

తిరుపతి - తిరుమల బసుసర్వీసుకూడా ఎస్సెన్సీయలు సర్వీసే అని ప్రకటించవలెను. ఆకువుకూలుపద్ధతి వల్ల లభించే బస్సులలో కొన్నిటిని దీనికి సప్లయి చెయ్యవలెను అని తిరుపతి తిరుమల దేవస్థానం సంఘంవారు మదరాసు ప్రభుత్వంవారికి వ్రాశారు.

—

### జిన్నావైఖరి ఖండన

లఖ్నో, సెప్టెంబరు 29:—

ఏ పరిష్కారానికిగాని పాకిస్థాన్ ఇవ్వటం తప్పనిపరి అని బొంబాయిలో జిన్నా గావించిన ప్రకటనను ఖండిస్తూ సంయుక్త రాష్ట్రాల హిందూమహాసభ కార్యకర్తలు వారివాళ్ తీర్మానించారు. జిన్నాగారి అసందర్భపు వైఖరివల్ల పరిష్కార మెన్నటికీ సాధ్యంకాదు. జిన్నాగారి బెదింపులకు హిందువులు లొంగరాదు, లొంగరు.

## క్రిప్సు సూచనలు: సి. ఆర్. వైఖరి

### దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి విమర్శ

బొంబాయి, సెప్టెంబరు 29:—

క్రిప్సు సూచనలను భారతీయులంగీకరింపవలెనని శ్రీ సి. రాజగోపాలాచారిగారు గావించియుండిన సూచనను విమర్శించుచు దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి క్రింది ప్రకటన గావించుచున్నారు:—

సర్ స్టాఫర్డు క్రిప్సుగారు తాను మొదట అవలంబించిన వైఖరిని మార్చుకొనెనని అందరికి తెలిసియే యున్నది. అధికారము సమష్టి బాధ్యతకల మంత్రిపర్గమున కుండునటియు, రాజప్రతినిధి అలంకార భూతుడుగా నుండునటియు మొదటగా చించిన సూచనను ఆయన ఉపసంహరించుకొనెను. దేశరక్షణము భారతీయుల వశమున నుండవలెనను కోరికను ఆయన యెంతమాత్రము అంగీకరింపకపోయెను. ఈ రాజ్యాంగమార్పులు లేకుండా క్రిప్సు సూచనల నంగీకరించుట లోపల కొబ్బరిలేని చిప్పను గ్రహించినట్లుండును. ఈ కోరికలను అధికారులు పానుభూతితో చర్చించునవకాశమున్నచో, గౌరవనీయులగు ఒడంబడికకు వచ్చుటకు అధికారులు సంసిద్ధతజూపుచో చెరసాలవెలుపలనున్న నాయకులే వైఖరి నూచన గావింపవచ్చును. నిజముగా ప్రభుత్వమువారు ఈపద్ధతికి అనుకూలముగా నున్నయెడల తమంతటతామే కాంగ్రెసునాయకులను విడుదలచేసి వారితో రాయబారములు ప్రారంభించియుండెడివారు. రాయబారము లెవ్వరితో జరుపవలెనో ప్రభుత్వంవారికి తెలియనిదికాదు.

### నిష్ప్రయోజనము

ఎడ్గార్ స్నోగారి ప్రకటనను ఆచారిగారు ఆమోదించుటవల్ల చెరసాలలలో నున్న నాయకులవైఖరి విషయమై ప్రజలమనములలో అనుమానములు కలుగుచున్నవి. 'క్రిప్సు సూచనలనంటి సూచనలను చెరసాలలయందలి నాయకులు అంగీకరింప సిద్ధముగా నున్నారనుట చాలా అస్పష్టము, అనిశ్చితమైనమాట. దేశమునకు మార్గము చూపుటయే ఈ మాటల ఉద్దేశ్యమనుచో నది కేవలము నిష్ప్రయోజనము. ఒకవంక కార్యపద్ధతులనుగూర్చి చెరసాలలోని నాయకులు గావించుసూచనలపై నాధారపడవలదని ప్రజలను కోరుచు మరియొకవంక తన్నాయకుల వైఖరినిగూర్చి ప్రస్తావించుట అసంగతము.

—

### భారత క్రైస్తవుల కోర్కెలు

ఊటీ, సెప్టెంబరు 27:—

నీలగిరి భారత క్రైస్తవులు నిన్న సమావేశమై ప్రస్తుత ప్రతిష్టంభన అంతంకావాలనీ, ప్రజాప్రభుత్వాలు రావాలనీ తీర్మానించారు. వైస్రాయి కార్యనిర్వాహకం, హైకోర్టుకు ఉద్యోగాలలో తమ హక్కుల పరిగా గమనించాలనీ, ఈ మధ్యనజరిగిన జిల్లా మున్సబు నియామకంలో క్రైస్తవులకు అన్యాయం జరగటం శోచనీయమనీ ప్రస్తుత ఆహార సమస్యను పరిష్కరించవలెననీ తీర్మానాలు చేశారు.

## మద్రాసుప్రభుత్వ నిర్ణయాలు

(1 వ పేజి తరువాయి)

కొన్నింటికి నూటికి 100 చొ॥ మరి కొన్నింటికి 50 చొ॥ స్టాంపు డ్యూటీ పెంచుటకు నిశ్చయించిరి. యుద్ధంవలన ఎక్కువలాభాలు వచ్చే వ్యాపారాలకు యీపన్ను వర్తించును. వివరాలు మదరాసు స్టాంపు ఆక్టు (1943) సవరణలో కనుగొననగును. దీనివలన రూ. 15 లక్షలు యీవత్సరము, పూర్తి సాలునకు రూ. 30 లక్షలు రాబడియుండును.

### విక్రయంపన్ను

అధికరాబడి యెక్కువభాగము వస్తువిక్రయంపన్ను పెంచడంవలన రాగలదు. రేపటినుండి రూ. 10,000 నుండి 20,000 లోపువరుగల వ్యాపారస్తులపై పన్ను రు. 4 నుండి రూ. 5 వరకు పెంచబడును. రూ. 20,000 పైన విక్రయంగల వ్యాపారస్తులకు నూటికి ¼ నుండి 1 వరకు పెంచబడును దీనివలన ఈ యేడు మిగిలిన ఆరునెలలకు రూ. 146 లక్షలు, పూర్తి సంవత్సరమునకు రూ. 292 లక్షలు రాగలదు. ఈ పన్ను వస్తువులు కొనేవారిపై వసూలు చేయబడుచున్నది. కావున, ప్రజలలో అన్ని తరగతులవారిపైన వారివారికొనగోలుపై యీభారం పడును. ప్రస్తుత పరిస్థితులలో యీపన్ను యెక్కువగ వ్యాపారం లాభాలనుండి వెల్లించబడునని ప్రభుత్వంవారు అనుకొనుచున్నారు. పెయింటు పైప్రెసు బియ్యం గుడ్డ తాలలలో లాభాలు చేయుచు గావున అచట యీ విక్రయంపన్ను వసూలుచేయబడదు.

ఈ పన్నుల వృద్ధి అంతటివలన మొత్తం యీయేడు ఆరునెలలలో రూ 179 లక్షలు, పూర్తిసాలున రూ. 340 లక్షలు వసూలగును.


# R.

అధికారము పొందని, ఒక డిస్ట్రిబ్యూటరు బియ్యమును అమ్మినందుకుగాను, సెప్టెంబరు 27 వ తేదీ సోమవారమునాడు శిక్ష వేయబడి రూ. 25 లు జుల్మానా విధింపబడెను.

అధికారము పొందని డీలరువద్ద బియ్యము కొనవద్దు

జ్వర నీరసము నెట్టు జయించుట

జ్వరముతో హెచ్చయిన ప్రమాదము, రక్తమునందు జ్వరము కలుగజేయు విషపదార్థములనుండి వచ్చునని, డాక్టర్లకు ప్రస్తుతము తెలియును. ఈవిషపదార్థముల నెదుర్కొనుటవలన, శరీరమందలి ప్రతి నరమును, అవయవమును నీరసించును.

శరీరమునకు పోషణ అతిశీఘ్రముగా కావలసినప్పుడు, కఠిన ఘనపదార్థములను జీర్ణముచేయలేనంత తక్కువగ జీర్ణశక్తియుండును. అతిసుకుమారమైన జీర్ణకోశమునకు క్రమనీయమని, పుష్టికరమైన ఆహార మట్టిస్థితియందు కావలెను. ఆకారణముచే డాక్టర్లు జ్వరములందు హార్లిక్సును శిఫారసు చేయుదురు.

హార్లిక్సును తీసికొనుటకు మొదలిడిన 'రోజునుండి' ఆరోగ్య మభివృద్ధి చెందును. బలహీనమైన నరములను, మాంసమును, కణజములను తిరిగి బలమైనవిగా చేయుటకు కావలయుపదార్థము లన్నిటిని కలిగిన పరిపూర్ణమైన ఆహారమే హార్లిక్సు. హార్లిక్సు నూతనమైన శక్తిని, బలమును కలుగజేసి, దృఢమైన ఆరోగ్యమును తిరిగి యిచ్చును. నేడే హార్లిక్సు కొనుటకు మీ కెమిస్టునుగాని, స్టోరులోగాని అడుగుడు.

హార్లిక్సు స్వస్థతను వేగిరపరచును

H 4147



వేంకటేశ్వరఆయుర్వేదనిలయం

చింతలూరు. ఆలమూరు. పోస్టు. యా॥ గోదావరి.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును

ఆంధ్రదేశమందు గల ముఖ్యపట్టణములలో 30 బ్రాంచి ఆఫీసులుగలవు. కేట్లాగు ఉచితము.





రాత్రి, పగలు అనేమాటలేదు. ఎప్పుడైనాసరే

సారిడాన్

అన్ని నొప్పులను 10 నిముషములలో అంతమొందించును.

యువకుడా! కొంచెమాగుము!

ఇప్పుడు నీజీవితం సుఖంగానే వుంది. మరి రేపెట్లా జరుగుతుందో నీకు తెలియునా? నీరాబడి యెప్పుడూ ఒకేమోస్తరుగా వుంటుందా? నీకు వివాహమై కుటుంబభారం నెత్తినపడ్డప్పుడు, వారి భవిష్యత్ సౌభాగ్యానికి నీవేమి గ్యారంటీయిస్తావు. జీవిత భీమాయే దానికి ప్రత్యుత్తరం.

వివిధ జీవితభీమాసంస్థలవారి పదుపాయాలను, ఒకదానికొకటి పోల్చిచూడుము. అన్నిటిలో యూనియన్ లైఫ్ నీకు మంచి లాభాలను యిస్తుందనికూడా తెల్సుకోగలవు. అంతేగాక యీరోజుల్లో యూనియన్ జీవితపాలసీయే మంచిపెట్టుబడి. ఈకంపెనీప్రతినిధితో సంప్రదించిన నీకు లాభకరంగా వుంటుంది.

జే. ఎం. అఖానేగారు, మేనేజింగు డైరెక్టరు.

# యూనియన్ లైఫ్

అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

(సామ్రాట్టులకు సామాన్యమానవులకు అక్కరకు వచ్చు కంపెని)

హెడ్ ఆఫీసు: ఫోర్టు, బొంబాయి.

బ్రాంచీలు:-సూరట్, బరోడ, అహమ్మదాబాదు, రాజకోట, కరాచి, ధార్వాడ్, కొల్హాపూర్, నాగపూర్, మద్రాసు, కొలంబో. చీఫ్ ఏజన్సీస్:-కలకత్తా, అమరావతి, జాంజిబార్. ఇండియా, సిలోను, బ్రిటిష్ యీస్టు ఆఫ్రికా అంతటా ఏజన్సీలుకలవు. "యూనియన్ లైఫ్" పాలిసీలు హెచ్చుప్రీమియం లేకుండ, శత్రునష్టాలనుండి రక్షణయొసంగును.

మద్రాసుప్రెసిడెన్సీ అంతటను, పలుకుబడిగల ఏజంట్లు, ఆర్గనైజర్లు కావలెను

బ్రాంచి సెక్రటరీకి వ్రాయుడు:

యూనియన్ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,

9, ఆర్మీనియన్ వీధి, వై.ఎం.ఐ.ఏ. బిల్డింగు, :: :: మద్రాసు.


### పత్తికొండ కో ఆపరేటివు స్టోర్సు

పత్తికొండ, సెప్టెంబరు 25:—

పై స్టోర్సు కార్యదర్శి మాకిట్లు వ్రాయుచున్నారు:—

స్టోర్సువారు ధాన్యం విక్రయించు విషయమై డైరక్టరులు గావించిన తీర్మానము గూర్చి ఈనెల 7 వ తేది పత్రికలో మీరు ప్రకటించినవార్త సరిగ లేదు. స్టోర్సు డైరక్టర్ల సమావేశంలో ఈ క్రింది తీర్మానం గావింపబడెను:—

"స్టోర్సుకు వచ్చిన బియ్యం కోటాలో గ్రామములో ఆహారపదార్థ సంఘము (ఫుడ్ కమిటీ) వారు నిర్ణయించిన మేరకు నెలకు అయ్యే కోటాను తీసియుంచి 15 గోజుల కొకతూరి సభ్యుల కిచ్చునట్లు తీర్మానించడమైనది".

ఈ తీర్మానమునందు సభ్యుల దురాశగాని, అన్యాయముగాని లేదని చెప్పుటలో అతిశయోక్తి లేదు. ఏలయన ఈ స్టోర్సుకు 30 టన్నుల బియ్యము - (800) బస్తాలు సప్లయి అగును - అందులో మొత్తము సభ్యుల సంఖ్య 123 (ఇతర గ్రామాల వారితో సహా) మెంబర్లకు రేషను ప్రకారం నెల బత్తెము తీసియుంచిన దాదాపు 100 బస్తాలు సరిపోవును. మిగత 200 బస్తాలు అదే రేషను ప్రకారము ఇతరులకు పంచిపెట్టుట న్యాయమే. కావు రాదు.

ఈ సర్క్యులరులో మెంబర్ల తోపాటు అమ్మిన బియ్యంగాక బీదల కమ్మిన ఇతర ధాన్యముల వివరములు, ఈక్రింద తెలుపుచున్నాము. జొన్నలు 820 సంచులు, కొర్రలు 710 సంచులు, రాగులు 108 సంచులు, సద్దలు 15 సంచులు, ఇటీవల పురప్రముఖులతో గూడిన ఫుడ్ కమిటీవారు నిర్ణయించిన రేటిగ పెద్దలకు 0-2-0, పిల్లలకు 0-1-0 ప్రకారము స్టాకువున్నంతవరకు ధాన్యమును అందజేసినారు, చేస్తారు గనుక స్టోర్సువారు గ్రామస్తులకుగాని, బీదలకుగాని అన్యాయము ద్రోహము చేయలేదని మనవి చేసుకొంటున్నాము.

# బర్మా కాందిశీకుల అవస్థలు

## అలవన్సు ఇచ్చు పద్ధతిలోని లోపాలు

### రాష్ట్ర కాందిశీక మహాసభలో అధ్యక్షుని ప్రసంగం-తీర్మానాలు

నరసాపురం, సెప్టెంబరు 28:— నిన్నటిదినం రాజోలులో ఆంధ్రరాష్ట్ర బర్మా కాందిశీకమహాసభ ద్వితీయసమావేశం శ్రీ అరటపల్లి నారాయణరావుగారి అధ్యక్షతను జరిగినది. సుమారు 6 వేల మంది ప్రతినిధులు అన్నిజిల్లాలనుండి ఈ సభకు వచ్చిరి.

ఆహ్వానసంఘాధ్యక్షులగు రాపాక వెంకటరెడ్డిగారు సభ్యులకు స్వాగతమిచ్చుచూ బర్మా ఆంధ్రుల కష్టములను క్లుప్తముగా వివరించి యీ సభకు తోడ్పడినవారందరికిని వందనము లర్పించిరి.

శ్రీ గూనూరు రామచంద్రరావు పంతులుగారు సభను ప్రారంభించిరి. విశాఖపట్టణంజిల్లాలో నిర్వహింపబడుతూవున్న తనిఖీ పనులనుగూర్చి ముచ్చటించుచూ ఆక్కడి పనివారల కివ్వబడుచున్న భత్యము మిక్కిలి స్వల్పముగా నున్నదనియూ, యిది జీవన ప్రమాణమునకునూ ఆరోగ్యమునకునూ తగినటులు లేదనియూ, యిది తదనుకూలముగా సవరింపబడవలయు ననియూ, చెప్పి యీ మహాసమావేశము సభాధ్యక్షుల యొక్క బర్మాలోని కృషికి నిదర్శనముగా నున్నదనిరి.

### అధ్యక్షుని ప్రసంగం

పిమ్మట సభాధ్యక్షులగు శ్రీ అరటపల్లి నారాయణరావుగారు బర్మా ఆంధ్రకాందిశీకులగురించి ముచ్చటించుచూ, యిప్పటికి 18 నెలలు గడచినను ఒక్కసారియైన ఎలవెన్సు రానివారు ఎందరో యున్నారనియూ, ఏదోనెపమున చాలమంది ధరఖాస్తులు త్రోసివేయబడుటయే కాక అలవెన్సులను పొందేవారిసంఖ్యనుకూడ తగ్గించుకొనవచ్చుటచేత, అనేకమంది స్త్రీలు, పురుషులు చాలకష్టము లనుభవించుచున్నారనియూ, చెప్పిరి. ప్రభుత్వమువారి ఏర్పాటులను స్థానికాధికారులు శాంతపాటి ఉదారబుద్ధితోను సానుభూతితోనూ, అనుసరింపవలసిన ఆవశ్యకత చాలకలదనిరి. విశాఖపట్టణము జిల్లాలో 60 వేల మంది కాందిశీకులు వున్నట్లుగా తెలియుచున్నదనియు యిన్నివేలమందిలోను యిప్పటికి యీజిల్లాలో ఏదోవిధమగు పని 8, 10 వేల మందికికంటె హెచ్చుగా దొరకినట్లు కనపడుటలేదనియు నుడివిరి. కరువు చట్టముక్రింద చేయించే పనులలో యీయబడుతూవున్న కూలి ఆకస్మికి తగిన ఆహారపదార్థములకును తదితర అవసరములకును సరిపోవునదిగా లేదనియు, కాందిశీకుల యొక్క కష్టసుఖములను కనిపెట్టి ప్రభుత్వమునకు తెలుపుటకై రిఫ్యూజీ ఆఫీసర్లు ఏర్పరుపబడియున్నప్పటికినీ వారు మన ఆంధ్రదేశముతోను ప్రజలతోనూ వారినివాసములు పనిపాటులతోను పరిచయము లేనివారు కావటంచేత వారిప్రయోజనము కాందిశీకులకు లభించుచున్నట్లుగా లేదనియు విశదీకరించి పిమ్మట కాందిశీకులకు తోడ్పడుతూ వచ్చిన శ్రీ వి. రామకృష్ణా, శ్రీ భాస్కరరావు నాయుడు, శ్రీ వారిసర్దేశముణి లక్ష్మీదేవి శ్రీ బెనెట్ కోదండరామపిళ్లెగార్లకు వందనము లర్పించుచూ వీరలవలెనే తక్కిన అధికారులనూ, వ్యవహరించినఎడల కాందిశీకుల కష్టములు యింతచేటుగా నుండవని హెచ్చరించిరి.

### తీర్మానములు

పిమ్మట యీ ముఖ్య తీర్మానములు సభవారిచే ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

అతురాజ్యముల ఏజంట్ల ప్రచారాలను, దురోధలను ప్రతిఘటింప వలెననియూ ప్రభుత్వమువారి కవసరమైన పనులను చేయుటకు బర్మా ఆంగ్లులు సంసిద్ధులై యున్నారనియూ తెలుపుతూ మిత్రమండలియొక్క సత్వర విజయం అభిలషించుచు తీర్మానింపబడెను.

### అలవన్సులు

ప్రభుత్వమువారు అలవెన్సులు మొదలైన వాటిని ఏర్పరచి తోడ్పడుతూయున్నందుకు యీ సభవారు తమ కృతజ్ఞతను తెలిపిరి. మరిన్ని విశాఖపట్టణము, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, నెల్లూరు మొదలైన జిల్లాలలో వున్న కాందిశీకులలో అనేకులకు యిప్పటికినీ ఒక్కసారియైన ఏ విధమైన ద్రవ్యసహాయమూ లభించియుండలేదనియు, ప్రభుత్వమువారు నిర్ణయించిన పరిమితిప్రకారముగా కొన్నిచోట్ల స్థానికాధికారులు అలవెన్సులు యిచ్చుటలేదనియు, ధరఖాస్తుదారుల స్థితిగతులను నిర్ధారణచేసి, ధరఖాస్తులను పరిష్కారము చేయుటలో చాలకాలహరణముఅగుచున్నదనియు, అలవెన్సులనిమిత్తమై చేసుకునే ధరఖాస్తులు చాలవరకు నిరాకరింపబడుచున్నదనియు, ఒక వ్యక్తికిగాని, కుటుంబమునకు గాని నిర్ణయింపబడిన జీవనప్రమాణముకు చాలీచాలనిరాబడిచేత ఆస్తి గలవారి ధరఖాస్తులుసహా నిరాకరింపబడుచున్నదనియు, ఒక అలవెన్సు తరువాత ఇంకో అలవెన్సు ఇవ్వటంలో ఆలస్యం జరుగుతున్నదనియు కాబట్టి పై లోటుబాటులను ప్రభుత్వమువారునూ, స్థానికాధికారులును సవరింపవలయుననియూ, స్థానికాధికారులకు తోడ్పడే దానికై ప్రతిమండలంలోనూ, తాలూకాలోనూ, స్థాపింపబడిన కాందిశీక సహాయకమిటీల తోడ్పాటును ప్రభుత్వమువారు అంగీకరించ వలయుననియు కోరుచు తీర్మానం చేయబడెను.

### విశాఖపట్నంజిల్లాలో కరువుపనులు

విశాఖపట్టణంజిల్లాలో కరువుచట్టంక్రింద నేర్పాటైనంలేని ఆంధ్ర కాందిశీకులకు పనిపాటులను కల్పించినందుకై ప్రభుత్వమువారికి యీ సభవారు తమ కృతజ్ఞతను ప్రకటించిరి. మరిన్ని కరువుచట్టంక్రింద నిర్ణయింపబడిన ఆహారసామగ్రి నిమిత్తమై యివ్వబడుతూవున్న దినభత్యానికి ధరల పెరుగుదలవల్ల ఆసామగ్రి లభించుటలేదు ఈభత్యము ఆహారప్రమాణానికి సరిపోక్క పనివారల ఆరోగ్యానికి భంగకరంగా వుంది. కాబట్టి పురుషులకు రోజుకు కనీసం 0-8-0 చొప్పున, స్త్రీలకు 0-6-0చొప్పున, పిల్లలకు 0-4-0 చొప్పున ఏర్పాటుచేయవలయుననియు కరువుచట్టంక్రింద తనిఖీలో జరచి చేయించబడుతూవున్న పనులను యితర ప్రాంతములలోనూ, చేయించుటకునూ, గ్రామపునరుద్ధరణకు సంబంధించిన నూతన త్రవ్వించుట, చెరువులను మరమ్మతు చేయించుట, కాలువలను, రోడ్లనూ మరమ్మతు చేయించుట మొదలుగాగల పనులను, ప్రారంభించి నిరుద్యోగిసమస్యను పరిష్కరించుటకై ప్రభుత్వమువారికోరుచు తీర్మానింపబడెను.

### వెల్ఫేరు ఆఫీసర్లు

భారతీయ ప్రభుత్వపు దేశాంతర శాఖవారు నియమించిన రిఫ్యూజీ ఆఫీసర్లు వెల్ఫేరు ఆఫీసర్ల విషయములో ఆంధ్రులపట్ల తీవ్రముగా వదలివేసినందుకై యీ సభవారు శీఘ్రముగా ఖండించుచున్నారు. ఇంతవరకునూ నియమించిన రిఫ్యూజీ ఆఫీసర్లు ఆంధ్రదేశముతోను, కాందిశీకుల నివాసములు, పనిపాటులతోనూ, పరిచయము లేనివారు కావటంచేత వారి ప్రయోజనము ఆంధ్ర కాందిశీకులకు లభించుటలేదని యీసభవారు ప్రభుత్వమువారికి విన్నవించుచున్నారు.

### కాందిశీకులకు భూములు

ఎస్టేటులు ల్యాండు అక్విజిషనుక్రింద యీ సభవారు తమ ఆమోదాన్ని తెలుపుతూ, బర్మా కాందిశీకులకు జమీందారీ భూములలో కుటుంబానికి 8 ఎకరములకు తక్కువ కాకుండా భూము లిచ్చిన్ని, వాని సేద్యమునకై తగు వసతులు కల్పించిన్నీ నిరుద్యోగ సమస్యను సాధించుటకై యీ సభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

### అప్పల వసూళ్ల వాయిదా

బర్మాలో రుణములు చేసి ఆంధ్రదేశమునకు వచ్చిన వారిపై దావాలువేసి డిక్రీలు పొంది, వారి ఆస్తులను జప్తులు చేయించుచూ వచ్చుచున్న పద్ధతిని నిలుపుటకై మారుచేరియను ప్రకటించి, 1941 డిశంబరుతరువాత జరిగినడిక్రీలను రద్దుచేసి వసూలైన అప్పులను వాపసుచేయవలసినది గా యీ సభవారు ప్రభుత్వమువారిని కోరుతున్నారు.

### ముగింపు

సభాధ్యక్షులు సభను ముగించుచూ సభకు వచ్చిన వేలకొలది ప్రతినిధులకు అన్నపానాదులొసగి యీ సభను జయప్రదముగా నిర్వహించిన ఆహ్వానసంఘమువారికిని వారికి తోడ్పడిన మిత్రులకును, వందనములను తెలిపిరి.

ఈ సభలో ఆంగీకరింపబడిన తీర్మానముల ప్రయోజనము కొంతవరకైన లభింపవలయునన్న ప్రతి మండలము యొక్క, తాలూకా యొక్క, ముఖ్యస్థానములలో, కాందిశీక సహాయకమిటీలను స్థాపించి స్థానికాధికారులకు తోడ్పడుతూ, ప్రభుత్వమువారి ఏర్పాటులను వినియోగించుకొనుటకంటె వేరుమార్గము లేదని అధ్యక్షులు చెప్పిరి. ఆంధ్రమండలములందలి సుమారు లక్షమంది కాందిశీకులలోను యే కొద్దిమందియో తప్ప అధికసంఖ్యాకులు నిరుద్యోగులుగా వున్నందున యీ సమస్యను పరిష్కరింపవలసిన ఆవశ్యకత అధికముగా నున్నదని చెప్పుచు తమ వుపన్యాసమును ముగించిరి.

పిమ్మట ఆహ్వానసంఘంవారికిని సభాప్రారంభికులు, అధ్యక్షులకున్నూ, తమ సూక్ష్మలోచనము నిచ్చిన జిల్లాబోర్డువారికిని, వందనములతోను సభ ముగిసినది.

---

### బద్దెపూడి వెంకట నారాయణ రెడ్డిగారికి వెరోలు

నూజెళ్లారుపేట, సెప్టెంబరు 26:— వేలూరు టౌయిలులో డిటెన్యూగా యున్న, సూర్యారుపేట తాలూకా కోటపోలూరు వాస్తవ్యులు, శాసనసభ్యులు శ్రీ బద్దెపూడి వెంకటనారాయణ రెడ్డిగారు 25-9-48 తేదీన ఒక నెల వెరోలుమీద విడుదల కాబడి ఈ దినం సూర్యారుపేటకు వచ్చి వారి స్వగ్రామమునకు వెళ్లిరి.

## ఆంధ్రమహాసభ స్థాయిసంఘం

### ప. గోదావరిజిల్లాలో ఎన్నికలు

(మా విలేఖరులవద్దనుండి)

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 28:— పశ్చిమగోదావరిజిల్లా ఆంధ్రమహాసభవారు తాడేపల్లిగూడెంలో, 27 వ తేదీని, శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావుగారి అధ్యక్షతను, సమావేశమైరి.

I. జిల్లా కార్యదర్శి, శ్రీ నడింపల్లి తిరుపతిరాజుగారు, జయిలులో ఉండిన కారణమున, వారిస్థానే శ్రీ తేతలి సత్యనారాయణమూర్తిగారు కార్యదర్శిగా ఎన్నుకొనబడిరి.

II. ఆంధ్రమహాసభ స్థాయిసంఘసభ్యులుగా పశ్చిమగోదావరిజిల్లానుండి దిగువవారు ఎన్నుకొనబడిరి:—

1. శ్రీయుతులు తుమ్మలపల్లి వీరభద్రరావు, 2. తేతలి సత్యనారాయణమూర్తి, 3. దంతులూరి నారాయణరాజు, 4. ఇవటూరి పల్లి భాస్కరరావు, 5. గొట్టుముక్కల వెంకన్న, 6. కొవ్వలి గోపాలరావు, 7. తత్త్వకూరి గోవిందాచార్లు, 8. చెరుకువాడ నరసింహం, 9 మాచిరాజు సత్యనారాయణ, 10. పసల సూర్యచంద్రరావు, 11. గ్రంధి వెంకటరెడ్డినాయుడు, 12. జవ్వాది లక్ష్మయ్య, 13. చుండూరి శ్రీరాములు, 14. కుర్రమిల్లి నారాయణమూర్తి, 15. బోళ్ల సుబ్బారావు, 16 నెక్కలపు వీరయ్యగార్లు, 7 శ్రీమతులు చుండూరి రత్నమ్మ, 18, ఇల్లూరి చుక్కమ్మగార్లు.

III. బళ్ళారిలో అక్టోబరు 23, 24 వ తేదీలందు జరుగబోవు, 23 వ ఆంధ్రమహాసభ వివిధ తాలూకాలనుండి, ప్రతినిధులు దిగువ నిర్ణీత సంఖ్యకు మించకుండా, ఎన్నుకొనుటకు, దిగువ కన్వీనర్లు, ఎన్నుకొనబడిరి.

1. నర్సాపురం తాలూకా 26 గురు. కన్వీనరు గొట్టుముక్కల వెంకన్న, 2. ఉణుకుతాలూకా 25 గురు క॥ చెరుకువాడ నరసింహం, 3. యేలూరుతాలూకా 22 గురు ॥ చుండూరి రత్నమ్మ, 4. భీమవరం తాలూకా 21 గురు క॥ దంతులూరి నారాయణరాజు, 5 తాడేపల్లిగూడెం తాలూకా 20 గురు క॥ తేతలి సత్యనారాయణ, 6. కొవ్వూరుతాలూకా 18 గురు క॥ ఇవటూరి పల్లిభాస్కరరావు, 7. చింతలపూడి తాలూకా 9 గురు క॥ నెక్కలపు వీరయ్య, 8. గోపవరం తాలూకా 9 గురు క॥ మాచిరాజు సత్యనారాయణగార్లు.

### రేపల్లె తాలూకా ఎన్నికలు

రేపల్లె, సెప్టెంబరు 28:— యీ రోజు సాయంత్రం ఈ తాలూకా ఆంధ్రసభ ఎన్నికలు జరిగినవి. అధ్యక్షులుగా వలి బాలసుందరరావుగారు, ఉపాధ్యక్షులు కటికినేని హనుమంతరావు, పోటూరి నాగభూషణంగార్లు. కార్యదర్శి పిష్టా సీతారామయ్య, రామదుసు వెంకటేశ్వరరావుగార్లు. కోశాధ్యక్షులు కొమరవోలు నారాయణరావుగారు, సభ్యులు ఆలపాటి నరసింహారావుగారు, యల్లాప్రగడ అనంతపద్మనాభయ్యగారు, పాతూరి సుబ్బయ్యగారు, మద్దుల గిరిరావుగారు, కుడితిపూడి పండరీకాక్షయ్యగారు, పాలకుర్తి నరసయ్యగారు, మరకా వెంకటేశ్వర్లుగారు, అబ్దుల్ రహమాన్ సాహెబుగారు, పాతూరి మధుసూదనరావుగార్లు.

గుంటూరుజిల్లా ఆంధ్రసభకు సభ్యులుగా టికినేని హనుమంతరావు, పాతూరి సుబ్బయ్య, మద్దుల గిరిరావు, యల్లాప్రగడ భాస్కరరావు, మరకా వెంకటేశ్వర్లు, పాలకుర్తి నరసయ్య, తమవర్తి అచ్చయ్య, గుత్తికొండ రాజబాపయ్య, యన్. పరంధ రామయ్య, చింతలపాటి హనుమంతరావు, షేక్ గారిబ్ సాహెబుగార్లు ఎన్నుకొనబడిరి.

ఈనాడు సాయంత్రం శ్రీ కన్యకాపరమేశ్వరి గ్రంథాలయసభ శ్రీ కన్యకాపరమేశ్వరీసత్రంలో జరిగినది. నూతనయెన్నికలు జరిగినవి.

అధ్యక్షులుగ బొలిశెట్టిరాజులుగారి గామార్డు పెద్ద అక్కబొట్లుగారు, ఉపాధ్యక్షులుగ తడికమళ్ల రామయ్యగారు, కార్యదర్శి కొమ్మూరి నరసయ్యగారు, సహకార్యదర్శులు బి. వి. సుబ్బారావు, భృగు ముళ్ళ క్రిష్ణమూర్తిగార్లు, కోశాధికారి బి. కుటుంబరావు మిగతా 9 మంది సభ్యులును ఎన్నుకోబడిరి.

యీ పూరిలో పురాతనమునుండి యీ రోజువరకు నిర్విఘ్నముగా జరుగుచుండిన కంకర వేదశాస్త్ర పాఠశాలకు ఒంగోలు తాలూకా తిమ్మసముద్రం కాపురస్తులు గోరంట్ల వెంకన్నగారు రు 500 ధర్మం యిచ్చినారు.

### నరసారావుపేట తాలూకా ఆంధ్రమహాసభ ఎన్నికలు

నరసారావుపేట, సెప్టెంబరు 26:— ఈ తాలూకా ఆంధ్రమహాసభ సాధారణ సభ్యులు శ్రీ చావలి అరధాని అడ్వకేటుగారి ఆఫీసులో యీ దినం సాయంత్రము సమావేశమై శ్రీ అల్లా నారపరెడ్డిగారిని అధ్యక్షులుగా మేళ్లచెర్వు ఆంజనేయశాస్త్రి, ద్రోణాదుల పుల్లయ్యగార్లను కార్యదర్శులుగను ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి.

పట్టణ ఆంధ్రమహాసభ సభ్యులు సమావేశమై శ్రీ ముప్పాళ్లకోట నారాయణగారిని అధ్యక్షులుగా, శ్రీ ములకబారి గోపాలకృష్ణయ్య అడ్వకేటు, యక్కల కనకయ్య సుప్రగాన్లను కార్యదర్శులుగను ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి.

## గోదావరి తూర్పు సెంట్రలు డెల్టాలు

### 1944 సం॥ రము రెండవపంట

(మా విలేఖరులవద్దనుండి)

తూ॥ గోదావరిజిల్లా సంఘం ఉపాధ్యక్షులు గుగ్గిరాల సూర్యప్రకాశరావుగారిట్లు వ్రాయుచున్నారు:—

గోదావరినది నీటివల్ల సేద్యమునట్టి తూర్పు, సెంట్రలు, పశ్చిమడెల్టాల భూములలో వర్షకాల శరత్కాలములలో పండునట్టి ధాన్యమునంటను ప్రథమపంట యందురు. సంక్రాంతిపండుగ తర్వాత పండించెడు పంటను రెండవపంట యందురు. ఈ వాడుక ఫసలీ సంవత్సరమునకు సరిపడదు. పశ్చిమ గోదావరి డెల్టాలో కలయిబేమన్ స్కీము కొన్ని యేండ్లనుండి అమలులో నున్నది. తూర్పు సెంట్రలు, డెల్టాలలో ఆ స్కీమును 1358 ఫసలీనుండి (1948-44 సంవత్సరము) అమలులో పెట్టవలసినదని గవర్నమెంటువారు నిర్ణయించి ఉత్తరవులు జారీచేసిరి. కాని ఆయుత్తరువులు కలెక్టరు ఆఫీసుకు ఇంజనీరులకుమాత్రము చేరినవి. ప్రస్తుతము మూడేండ్ల కొకసారి మాత్ తెరిపి కాలువలపట్టిక ప్రచురింపబడి దానిలో ప్రతియేట స్వల్పమార్పులు యింజనీర్లు కలెక్టరు మంజూరుకు లోబడు పద్ధతిని డిశంబరునెలలో చేయుచుందురు. 1948-44 సంవత్సరమున 9 నెలలు అప్పుడే గడిచిపోయెను. ఇక రెండునెలలలో ప్రథమ పంటకోతకు వచ్చును. 1944 జనవరిలో సెంట్రలు డెల్టాలో ఫిబ్రవరి నెలలో తూర్పుడెల్టాలో రెండవపంట పారుబడియారంభమగును. ఇప్పటివరకు అమలులో పెట్టవలసిన స్కీముయొక్క వివరములు రయితులకుగాని గ్రామాధికారులకుగాని తెలియనటులు దానిని జిల్లాగజటులో ప్రచురించలేదు. ఆ స్కీమునుపట్టి ఒకకాలవక్రింద భూములు (1) శాశ్వతముగ రెండవ పంటకు మాత్ (2) శాశ్వతముగ రెండవ పంటకు తెరిపి (3) రోటేషన్ (వంతుల ప్రకారము సేద్యము) అని నిరూపింపబడుట. అట్టి సంజాయిషీ మూలగ సిద్ధము చేసి ప్రతిగ్రామాధికారికి అందజేసి పిమ్మట అవసరములో పెట్టినపక్షమున ఎవ్వనికి అన్యాయము జరుగదు. ఈ ఆక్షేపణలను తెలుపుచు గోదావరి జిల్లాసంఘమువారు 1354 ఫసలీనుండి స్కీము అమలులోనికి వచ్చునటుల ఆజ్ఞాపించుచు, 1945 సం॥ము నుండి మూడేండ్ల ప్రోగ్రాము అమలులో నుండదని ప్రకటించుటలు ఇరిగేషన్ బోర్డువారిని కోరిరి. జవాబులేదు.

### ఇంజనీయరు ప్రకటింపవదలచిన నోటీసు

కాని తూర్పుగోదావరి డెల్టా యింజనీరుగారుమాత్ర మీ క్రింది నోటీసు, సెప్టెంబరు నెల జిల్లా గెజటులో ప్రచురింపబడునని తెలియజేసిరి. ఆ నోటీసు చన్నపురిలో అచ్చుపడి అక్టోబరునెల మధ్యమునకు కాకినాడ చేర్చారు. కాకినాడనుండి త్వరపడి పంపిలేని దాని కాపీలు నవంబరు మొదటివారమునకు గ్రామములు చేరునేమో.

ప్రచురింపబడగల నోటీసు క్రింది విధంగ వున్నట్లు తెలియుచున్నది:—

"ఇందుమూలముగా తెలియజేయడమేమనగా గోదావరి యీస్టర్న్ సెంట్రలు డెల్టా రెండవపంటలో కలైజేషన్ ప్రొపోజల్సు గవర్నమెంటువారిచే శాంక్షను చేయబడినవి అవి ఈ 1353 ఫసలీనుండియే అమలులోకి లేబడినవి. అందుచేత యీ సంవత్సరము (1944) రెండవపంటకు యేరియాలు లేక మాత్ తెరిపి కాల్వలు యీ లోకలైజేషన్ ప్రకారము అమలులో పెట్టబడును. ఇదివరకు అమలులో నున్న యీయరియా ప్రోగ్రాములో వ్రాసియున్న నోటు ప్రకారము రద్దు చేయబడును.

కావున రయితులు స్కీము తపిశీల్లు కన్నులార గెజటులో చూచుకుందాక 1944 సం॥రపు రెండవపంట ప్రయత్నములు చేయుట వారికి యిబ్బందికరము కావచ్చును.

### కేసు ఉపసంహరణ

కనుమూరు, సెప్టెంబరు 26:— కృష్ణాజిల్లా జాతీయ యువజనసంఘ కార్యదర్శి రామకుమారవర్మగారు గత నాలుగు మాసముల క్రిందట ఇండియా దేశరక్షణ చట్టంక్రింద బెజవాడ పోలీసువారిచే అరెస్టు చేయబడి గుడివాడ సబ్ జైలులో రిమాండు నందుంచబడ్డారు. నిషిద్ధ వాఙ్మయం వుంచుకొనిరని 38(5) (89)6 సెక్షనుల ప్రకారం వీరిమీద నేరం ఆరోపించగా వర్మగారు డిఫెన్సు చేసుకున్నారు. కేసు, గుడివాడ అడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు ధర్మరాజుగారి దగ్గర దాఖలుచేయబడినది నిన్నటి రోజున పోలీసువారు వీరిమీద మోపబడిన కేసును వుపసంహరించుకొనుటవల్ల మేజస్ట్రేటుగారు వర్మగారిని విడుదలచేశారు.

---

## ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులవద్దనుండి)

### నెల్లూరు మండల సహాయ సంఘం

నెల్లూరు, సెప్టెంబరు 26:— పై సంఘపు కార్యదర్శి శ్రీ గండవరపు హనుమారెడ్డిగా కీక్రిందిప్రకటన గావించుచున్నారు:—

ఈ కాటకాన్ని ఎదుర్కోవడానికి ఈ జిల్లాలో మండల సహాయ సంఘం నయమించబడినది. దీనిక్రింద తాలూకా పట్టణ ఫిర్కా సంఘములు ఏర్పడి పనిచేయనున్నవి. త్వరలో ఈ సంఘము ద్వారా ప్రజలలో అధిక ఆహారఉత్పత్తికి మితవ్యయమునకు ప్రజాసామాన్యమునకు ఇంకా అవసరమును సూచనలు గావించి ప్రచారముగూడా సలుపబడును. ప్రస్తుతం జర్గుచుండే గ్రోమోర్ ఫుడ్ ప్రచారాలపైనే ప్రజలు ఆధారపడక ప్రతియొక్కరు స్వయంకృషికి మితవ్యయానికి బూనుకోవలెను. త్వరలో ఆంధ్రదేశంలో బళ్లారి రాష్ట్రసభలలో ఒక బలీయమైన రాష్ట్రసంఘము గూడా ఏర్పరుపబడును.

ఈ మండల సంఘమునకు శ్రీ పైడాసుబ్బరామయ్య శ్రేష్ఠిగారు అధ్యక్షులగను, కా. రామనాథంగారు కోశాధికారులుగ ఎన్నుకోబడిరి. మండలవాసులందరు క్షామనివారణకై ధనము ప్రోగుచేసి కోశాధికారికి పంప విజ్ఞప్తి చేయుచున్నాను.

### మట్టం బియ్యమును తెప్పించగూడదు

కడప, సెప్టెంబరు 29:— ఈనెల 26 వ తేదీని కడపజిల్లా కలక్టరు శ్రీ యు. హెచ్. మించెలుగారు ఈ జిల్లాకు బియ్యమును దిగుమతిచేస్తున్న వర్తకులకందరికి వార్నింగుయిస్తూ యీరీతిగా వక ప్రకటన చేశారు.

కడపజిల్లాకు బియ్యమును తెప్పిస్తున్న వర్తకులెవరూకూడా మట్టంగల బియ్యమును అంగీకరించగూడదు. అటువంటిరకాల బియ్యమును తెప్పించకూడదు. ఈలాటి రకాలను యెవరైనా తెప్పిస్తే 1942 ఆహారధాన్యాల కంట్రోలు ఆర్డరుప్రకారం యీవరకు యీ వర్తకులకియ్యబడిన లైసెన్సులు రద్దుచెయ్యబడును.

### నరసారావుపేటలో బెంగాలు క్షామనివారణ దినము

నరసారావుపేట, సెప్టెంబరు 26:— గడచిన సోమవారమున స్థానిక స్నేహితుల పార్కులో శ్రీ నల్లపాటి వెంకట్రామయ్య చౌదరి జిల్లాకోర్టు వకీలుగారి అధ్యక్షతన బెంగాలు క్షామనివారణదినము జరుపుటకు బహిరంగసభ జరుపబడినది. బెంగాలు రాష్ట్రమునందును, రాయలసీమయందును క్షామమువలన బీదలుపడుచున్న కష్టములను గమనించి కొందరుపెద్ద లుపన్యసించిరి. తదంతరము పై రెండుదేశములకు విరాళములను వసూలుజేయుటకు నొకకమిటీనేర్పాటు చేసినపిదప సభ సమాప్తము చేయబడెను.

---

## జనరల్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్, అజ్మీర్.

1942 వ సం॥ డిసెంబరు 31 వ తేదీతో అంతమగు సంవత్సరమునకు జనరల్ అష్యూరెన్సు సొసైటీకి రు. 88,34,980 లకు 3367 జీవితభీమా దరఖాస్తులు వచ్చినవి. రు. 71,06,000 లకు 3021 పట్టాలు జారీచేయబడినవి. రు. 22,08,520 ల ప్రీమియము రాబడి కలిగినది. మొత్తమురాబడి రు. 26,45,310 లుండినది. రిస్కు. 4,77,773 లకు మరణములవలన నను, రు. 6,11,545 లకు మెచూరిటీలవలనను క్లెయిములు కలిగినవి. క్లెయిములతోసహా మొత్తము రు. 17,97,561 లకు ఖర్చులు కలిగినవి. జీవితభీమానిధికి ఈ సంవత్సరము రు. 8,47,749 ల మొత్తము చేర్చబడినది. ఇంతవర కేసంవత్సరమునను జీవితభీమానిధి కింతమొత్తము కలుపబడలేదని తెలియుచున్నది. ఆయవ్యయముల దామాయిషా 25% ఉండినది. ఈ దామాయిషా గత మూడుసంవత్సరములకన్న 1942 వ సం॥న తక్కువగానున్నది. 1942 వ సం॥న జనరల్ అష్యూరెన్సు సొసైటీ వ్యాపారము సర్వతోముఖముగ అభివృద్ధిపొందినది.


స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి మంచి బలమును కలుగజేయును

విధేయ సింధూరము

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.



పేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, ఏటూరి వానుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవినవైద్యకమతమును ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.



## జనరల్ అస్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.,

స్థాపితం 1907. హెడ్డాఫీసు, అజ్మీరు.

**1942**

**ఇంకొక అభివృద్ధి సంవత్సరం**

క్రొత్త వ్యాపారం రు. 71,00,000 లకు పైగా
ఆస్థులు దాదాపు రు. 1,25,00,000 లకు పైగా
ఖర్చుల దామాయిషా యింకా తగ్గినది 25%

**భీమాచేయుటకు, ప్రాతినిధ్యం గొని పనిచేయుటకు ఉత్తమమైన జీవిత సంస్థ.**

చైర్మన్: బి. ఎన్. జలాన్‌గారు. ప్రొప్రయిటరు, మెసర్సు. సురాజ్మల్ నగర్‌మల్, కలకత్తా. డైరెక్టర్, నార్త్ బెంగాల్ షుగర్ మిల్సు కంపెనీ, లిమిటెడ్., స్టార్ పేపర్ మిల్సు లిమిటెడ్, యునైటెడ్, కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్ వగైరా వగైరా.

జనరల్ మేనేజరు: బ్రహ్మదత్తగారు, బి ఎస్‌సి., ఎల్‌ఎల్. బి, ఎఫ్. ఎస్. ఎస్. (లండన్).



## ఉత్తమమైన ఔషధ సలహా ఉచితము

సాహిత్యోపాధ్యాయ కవిరాజ శ్రీ రాజాని శాంతో విశ్వాస్, వైద్యశాస్త్రి, కవిభూషణగారు, బెంగాలులో సుప్రసిద్ధ గవర్నమెంటు రిజిస్టర్డు ఆయుర్వేద వైద్యులు (రిజిస్ట్రేషన్ నెం. 6001, కలకత్తా) దిగువ తెలిపిన స్థలమునందు ఆయా తేదీలలో మకాము చేయుదురు.

| | | | |
|---|---|---|---|
| 1.10.48 / 2.10.48 | తెనాలి | కన్యకాపరమేశ్వరిసత్రం ఉ॥గం. 8 నుంచి 11-30 వరకు మా॥ గం. 4 నుంచి 7 వరకు | |
| 4-10-48 / 5-10-48 | గుంటూరు | కోట లక్ష్మీకాంతరావు, సాధన ఏజెంటు, పట్నంబజారు. | ,, ,, |
| 7-10-48 / 8-10-48 | ఏలూరు | శ్రీ కనుమహరనాథ్ మెడికల్‌హాల్ | ,, ,, |
| 9-10-48 | తాడేపల్లిగూడెం | రత్నా మెడికల్‌హాల్ | ,, ,, |
| 11-10-48 | తణుకు | మెసర్సు జాలీ అండ్ కో. | ,, ,, |
| 13-10-48 | పాలకొల్లు | మెసర్సు వి.ఎస్. స్వామి & సన్సు. | ,, ,, |
| 14-10-48 / 16-10-48 | నర్సాపురం | మెసర్సు రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు. | ,, ,, |
| 17,18-10-48 / 20-10-48 | కాకినాడ | మెసర్సు హెల్సు అండ్ కో, కాలేజి స్ట్రీట్. | ,, ,, |
| 21-10-48 | రామచంద్రపురం | మెసర్సు లక్ష్మీ మెడికల్ స్టోర్సు. | ,, ,, |
| 22-10-48 / 23-10-48 | రాజమండ్రి | మెసర్సు డ్రగ్ హౌస్. | ,, ,, |

మీ వ్యాధి యెంత దీర్ఘకాలముదైనా, ముదిరిపోయినా పరవాలేదు. ఈ వైద్యుని సలహా తీసికొని సాధన ఔషధాలయవారి శ్రేష్ఠమైన శుద్ధ ఆయుర్వేద ఔషధములనువాడినచో, మీకు తప్పక గుణము కలిగి మీరు కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి సంపాదించుకొన గలరు.

ఔషధాలయపు అధ్యక్షులు: డాక్టరు జోగేశ్ చంద్రఘోష్ ఎం. ఏ., ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్.సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) యిదివరలో భగల్‌పూరు కళాశాలలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.



## సాధనఔషధాలయ-డక్కా.

బ్రాంచీలు, ఏజన్సీలు యిండియాలో అంతటనూ, విదేశాలలోను కలవు

ఆంధ్ర, దక్షిణమండలాలు, నైజాం రాష్ట్రాలకు సోల్ ఏజంట్లు:—

శ్రీ నివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు
రేపల్లె (గుంటూరు జిల్లా)